



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318, పేజీలు : 12 వెల : 6.50





పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో మరిన్ని మెరుగులు దిద్దుతూ .. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి మరింత జీవం పోస్తూ..

**ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..**

# ఇక నుండి.. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద

# రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..

## కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

"డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" క్రింద చికిత్సల వ్యయ పరిమితి రూ. 25 లక్షలకు పెంపు, మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్య శ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేయించే కార్యక్రమం, ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలన్నింటిని వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమానికి నాంది పలుకుతూ.. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుండి నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేటి నుండి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీతోపాటు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ అయ్యేలా చూడనున్న ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు.. తద్వారా 1.48 కోట్ల కుటుంబాలకు మరియు 4.25 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృతంగా పూర్తి అవగాహన..!

### కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు

- ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్, లబ్ధిదారుని ఫొటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలతో ABHA ID..
- ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకొనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టరు సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు, ఆరోగ్య మిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు.. తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన.. మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు మార్గం సులభతరం..




### వైఎస్సార్ ఆరోగ్య ఆసరా

దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ. 225ల చొప్పున నెలకు రూ. 5,000, రెండు నెలలైతే రూ.10,000లు అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు

**ఆరోగ్య ఆసరా**

అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు 25,27,870 మందికి అందించిన లబ్ధి రూ.1,310 కోట్లు..

గత ప్రభుత్వంలో ఏటా సగటున కేవలం రూ.1,034 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన దుస్థితి నుంచి ..

"డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" మీద ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా ఖర్చు చేసిన మన జగనన్న ప్రభుత్వం..

క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా నాలుగున్నర సంవత్సరాల కాలంలో వీటి మీద రూ.1,897 కోట్లు వ్యయం చేసిన జగనన్న ప్రభుత్వం..

వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ.32,279 కోట్లు ..

"డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" కి సంబంధించి ఏ రకమైన ఇబ్బందులున్నా

**జగనన్నకు చెబుదాం**

1902

టోల్ ఫ్రీ నంబర్ లేదా 104/14400



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్



వైద్య సేవలు అందుకుంటున్న మహిళ



ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్



ఆరోగ్యశ్రీ క్రింద నెట్ వర్క్ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం


మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి..


ఇది ప్రాణం విలువ తెలిసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాన్ని 18 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 11 గం.లకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..

# ఇక నుండి.. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..

## కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2

- ఫేజ్ -2లో భాగంగా 1 జనవరి, 2024 నుండి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు..
- ఫ్యామిలీ డాక్టర్ సూచన మేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు మందులు చేరవేసి అక్కడి నుండి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే WHO/GMP ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం..
- మందులు అయిపోయిన తర్వాత వాటి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా విలేజ్ హెల్త్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం చేసి నేరుగా డోర్ డెలివరీ చేసే సదుపాయం..

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్..

.. వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్) దేశానికే రోల్ మోడల్‌గా..
గత ప్రభుత్వంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే మీ వద్దనే ఉచిత వైద్యం అందించేలా, దేశంలో ఎక్కడా లేని విధంగా..
ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్, ప్రతి మండలానికి కనీసం రెండు పి.హెచ్.సి.లు, ప్రతి పి.హెచ్.సి లో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 వాహనంతో అనుసంధానం.. ఒక డాక్టర్ పి.హెచ్.సి లో ఉంటే మరొక డాక్టర్ ప్రతిరోజు తనకు కేటాయించిన గ్రామాలలోని డా. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నారు..

## కొత్తగా 53,126 వైద్య సిబ్బంది నియామకం.. నిరంతరాయంగా ఖాళీల భర్తీ..



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో కొత్తగా 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించిన జగనన్న ప్రభుత్వం.. సగటున దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61 శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4 శాతం మాత్రమే కావడం మనందరికీ గర్వకారణం..

| గత ప్రభుత్వం.. | మన ప్రభుత్వం.. |
|---|---|
| • అరకొరగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు.. ప్రాణాలు నిలుపుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన దుస్థితి.. క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏవిధమైన వెసులుబాటు లేదు.. ఆరోగ్యశ్రీ కోసం ఏటా చేసిన వ్యయం కేవలం రూ. 1,034 కోట్లు.. | • మన ప్రభుత్వంలో వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో.. చికిత్స వ్యయ పరిమితి రూ. 25 లక్షల వరకు పెంపు.. క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి పరిమితి లేకుండా ఉచిత చికిత్స.. డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పై మన ప్రభుత్వం ఏడాదికి చేసిన వ్యయం రూ.4,100 కోట్లు .. |
| • 1,059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితం.. మానవతా దృక్పథం మాటే లేదు.. | • వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుస్తూ చికిత్సల సంఖ్య 3,257 కి పెంపు.. రాష్ట్ర పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురైన ఇతర రాష్ట్రాలకు చెందిన బాధితులకు డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు లేనప్పటికీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా నగదు రహిత చికిత్స.. |
| • ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్య 748 మాత్రమే.. ఇక బిల్లుల మాట దేవుడికెరుక.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మెట్రో నగరాల్లో క్యాన్సర్, గుండె జబ్బులు, చిన్న పిల్లల జబ్బులు వంటి 3 స్పెషాల్టీస్‌లో మాత్రమే 72 ఆస్పత్రులలో అందుబాటు.. | • నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్య 2,309 కి పెంపు.. ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాత ఆసుపత్రులకు క్రమం తప్పకుండా బిల్లుల చెల్లింపు.. గత ప్రభుత్వ బకాయిలు రూ. 680 కోట్లు కూడా మన ప్రభుత్వమే చెల్లించింది.. హైదరాబాద్ లో 85, బెంగళూరులో 35, చెన్నై లో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లలో మెరుగైన చికిత్సలు.. రాష్ట్రం వెలుపల మొత్తంగా 204 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు. |
| • ఆరోగ్య ఆసరా లాంటి పథకం లేనేలేదు.. | • వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ. 225 చొప్పున నెలకు రూ. 5,000 లు.. అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు "ఆరోగ్య ఆసరా" అందిస్తూ ఇప్పటివరకు 25,27,870 మందికి రూ.1,310 కోట్ల లబ్ధి.. |
| • అతి స్వల్పంగా అంబులెన్స్ సేవలు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్నా గంటల తరబడి అంబులెన్స్ కోసం వేచి ఉండాల్సిన దుస్థితి.. | • ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు.. 500 తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలతో కలిపి 2,204 వైద్య వాహనాలు అందుబాటులో.. |
| • మందులు కూడా అరకొరగానే ఆస్పత్రుల్లో అందుబాటు.. అవీ నాణ్యత లేనివి.. | • WHO/GMP ప్రమాణాలు కలిగి అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి.. |
| • గతంలో పేదవారు ఆసుపత్రులకు వెళ్లడానికి రవాణా ఛార్జీలు ఇవ్వాలన్న ఆలోచనే లేదు.. | • జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నుంచి ఆసుపత్రులకు రిఫర్ చేసిన వారికి ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా వైద్యం.. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న అనంతరం వారు తిరిగి ఫాలో అప్ చెకప్ కోసం డాక్టర్ వద్దకు వెళ్లేందుకు రవాణా చార్జీల క్రింద రూ. 300 చెల్లింపు.. |
| • మెడికల్ కాలేజీల సంఖ్య అంతంత మాత్రమే.. | • అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలోనే ప్రభుత్వ రంగంలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం.. ఇప్పటికే 5 కాలేజీలు ప్రారంభం.. |
| • విలేజ్, అర్బన్ హెల్త్ క్లినిక్ లు అరకొర.. | • రాష్ట్రవ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌లు.. |
| • ఉద్దానం కిడ్నీ బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదు.. | • రూ. 785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డా. వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచి నీటి ప్రాజెక్ట్, పలాసలో కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు.. |
| • ఏ చిన్న జబ్బు వచ్చినా వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు సైతం మండల కేంద్రంలోని పి.హెచ్.సి కి వెళ్లాల్సిన దుస్థితి.. తీరా అక్కడికి వెళితే డాక్టర్లు అందుబాటులో ఉంటారో లేదో తెలియని దిక్కుమాలిన స్థితి.. | • మన ప్రభుత్వంలో మన గ్రామంలోనే మన గడప వద్దనే వైద్యం అందేలా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్.. మన సచివాలయ పరిధిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లు.. గర్భిణీ స్త్రీలకు మేలు చేస్తూ ఆరోగ్యశ్రీ ఓపీ ప్రొసీజర్లలో TIFFA స్కాన్ మరియు USG స్కాన్ లను సైతం చేర్చిన జగనన్న ప్రభుత్వం.. |
| • గిరిజన ప్రాంతాల్లో వైద్యం గాలికొదిలేసిన పరిస్థితి.. హృద్రోగ బాధితులను పట్టించుకున్న దాఖలాలు శూన్యం.. | • గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం.. పాడేరు, పార్వతీపురం, నర్సీపట్నం గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు.. తిరుపతి (పిల్లల హార్ట్ సెంటర్), కడప (మానసిక ఆరోగ్య కేంద్రం), పలాస (కిడ్నీ సెంటర్) లలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.. హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్ లు.. గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటు దిశగా అడుగులు.. |

## వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 53,02,816 | 11,860 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 25,27,870 | 1,310 |
| 104 సర్వీసులు | 2,84,81,484 | 619 |
| 108 సర్వీసులు | 35,50,644 | 589 |
| తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ | 3,27,289 | 71 |
| డా. వైఎస్సార్ కంటి వెలుగు | 1,13,35,651 | 127 |
| "నాడు-నేడు" లో భాగంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం | | 8,480 |
| ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునికీకరణ | | 3,820 |
| మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం (సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాల, కడప) | | 518 |
| డా. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ (భవన నిర్మాణం, మరమ్మతులకు) | | 1,692 |
| సి.హెచ్.సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి పనులు | | 1,223 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు) | 52,426 | 1,415 |
| పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ | | 85 |
| కరోనా సమయంలో ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సౌకర్యాలు | | 426 |
| అంగన్‌వాడీలలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు | | 44 |
| మొత్తం వ్యయం దాదాపు రూ. 32,279 కోట్లు | | |

ఇది ప్రాణం విలువ తెలిసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాన్ని 18 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 11 గం.లకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318, పేజీలు : 12 వెల : 6.50



ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్ఛేంజి ప్రారంభం 5లో

నేడు తిరుమలకు రాష్ట్ర గవర్నర్ నజీర్ 6లో




ఆదివారం హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన చంద్రబాబు నాయుడు

## చంద్రబాబు, పవన్ భేటీ

### సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 17:** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివారం రాత్రి మాదాపూర్‌లోని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాసానకి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, మేనిఫెస్టో రూపకల్పన తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించిన్నట్లు సమాచారం. తాజా రాజకీయ పరిస్థితులు,వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా చర్చలు జరిగిందని జనసేన పార్టీ ట్విట్టర్(ఎక్స్)లో తెలిపింది. ≫7

# స్వయం ఉపాధిలో యువతకు చేయూత



### ● నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కార్యాచరణ ● చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ● ఈ పరిశ్రమల ఉత్పత్తులకు ప్రభుత్వ భరోసా: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధిరంగంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలను చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కార్యాచరణ జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాల పట్ల యువతకు మంచి అవగాహన కల్పించడమే కాకుండా, వారు అన్ని విధాలుగా స్థిరపడేందుకు చర్యలుండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యను అందిస్తున్న క్రమంలో ఆయా నిపుణతా రంగాలకు చెందిన యువతీ,యువకులకు అండగా నిలవాలని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా పలు విప్లవాత్మకచర్యలు,సంస్కరణలను చేపడుతున్నట్లు వివరించారు.ప్రభుత్వం స్థూల, చిన్న,.మధ్య తరహా పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. యువతలో వృత్తి నైపుణ్యం పెంచడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారుపరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖ పట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ది రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ది చేయడం, వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్దికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలుఅంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా చేర్చారు. పాలసీని కచ్చితంగా అమలు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా అభివృద్ధికి పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులకు సిఎం జగన్ సూచించారు.అంతేకాకుండా ఈ పరిశ్రమల ఉత్పత్తికి ప్రభుత్వ పరమైన భరోసా కల్పించాలన్నారు. ఉత్పత్తుల మార్కెటింగ్‌లోను ప్రభుత్వ సహకారం ఉండాలన్నారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు ≫7

# కాపులకు అండగా ఉంటాం

### పేదలకు కూడు, గూడు కోసమే టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్

### పంచగ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం: లోకేష్

### పెందుర్తి, గాజువాకలో 'యువగళం'



ఆదివారం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్రలో డ్వాక్రా మహిళలు లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**విశాఖపట్నం,డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం పెందుర్తి, గాజువాక నియోజకవర్గాల్లో లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగింది. పెందుర్తి నియోజకవర్గం పరవాడ మార్కెట్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పాదాల చెంత తెలుగువారి ఆత్మగౌరవం బందీగా మారిన సమయంలో ప్రపంచానికి తెలుగువారమని కాలర్ ఎగురేసుకొని తిరిగేలా చేసిన మహానీయుడు స్వర్గీయ ఎన్టీఆర్‌ని కొనియాడారు.

పేదవాడికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న లక్ష్యంతో రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పక్కాగృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేశారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమాన్లు పాల్గొన్నారు. అనంతరం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా డ్వాక్రా మహిళలు లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఆసరా డబ్బులు గ్రూపులకు జమకాలేదని, ఈ ప్రభుత్వంలో మహిళలకు చేసిందేమీ లేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ≫7

### జనసేన పార్టీ కాదు..

## అదో టెంట్ హౌస్

### మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ, డిసెంబరు17, ప్రభాతవార్త ప్రతినిధి:**పవన్ కల్యాణ్ జనసేన రాజకీయ పార్టీ కాదని,అదో టెంట్ హౌస్ మచిలీపట్టణం ఎంఎల్ఏ,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) పునరుద్ఘాటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేనను పవన్ కల్యాణ్ తెలుగుదేశం పార్టీకి అద్దెకు ఇచ్చారని ఆరోపించారు.మన ఇళ్లల్లో పండుగలు, పబ్బాలు,వేడుకలు చేసుకునేందుకు షామియానాలు, కుర్చీలు అద్దెకు తెచ్చుకుంటామన్నారు.పవన్ కల్యాణ్ తన పార్టీని లీజుకు ఇస్తుంటాడన్నారు. పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమలేదన్నారు. వారి సంక్షేమంపై ఆలోచనే లేదన్నారు. పవన్ కల్యాణ్ చంద్రబాబు మనుగడ కోసమే పనిచేస్తున్నాడన్నారు.అందుకే తన పార్టీని దీర్ఘకాలం పాటు చంద్రబాబుకు అద్దెకు ఇచ్చాడన్నారు.పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యులు తెలంగాణ లోనే ఓటేస్తారన్నారు. రాజకీయాలు మాత్రం ఏపీలో చేస్తుంటారన్నారు.తాను మాత్రం చనిపోయినా ఎపిలోనేనన్నారు. తమ శవాలను పూడ్చినా ఎపిలోనే అని నాని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ పార్టీలో అన్ని విధాలుగా ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. తనకు కీలకమైన మంత్రి పదవిని ఇచ్చారన్నారు. తాను మంత్రిని ≫7

# సిపిఎం రూటు ఎటు?

### ఒంటరి పోరా? ఇతర పార్టీలతో పొత్తులా?

### 16 అసెంబ్లీ, మూడు లోక్ సభ స్థానాలపై సిపిఎం దృష్టి

### టిడిపి అధినేత చంద్రబాబు స్నేహం ఎవరితో..?

**అనంతపురం, డిసెంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ వ్యూహం ఏమిటీ..? రాష్ట్రంలో ఒంటరి పోరునా..? ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొని సిపిఎం ఎన్నికల బరిలో దిగుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ఇప్పుడే చెప్పలేమంటున్నారు. సిపిఎం నేతలు, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పాటు పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలో దిగాలని సిపిఎం కూడా యోచించింది. అయితే సిపిఎం వారు కోరిన కొన్ని సీట్లు కూడా ఇచ్చేందుకు కూడా కాంగ్రెస్ నేతలు మొండికేశారు. దీంతో ఒక సీట్ ఇచ్చినాక ఆంగ్రెస్ పొత్తుపెట్టుకుని తెలంగాణలో సిపిఐ బరిలో దిగింది. అయతే సిపిఎం మాత్రం తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ఎన్నికల్లో సిపిఐ స్థానాన్ని గెలుచుకోగా సిపిఎం ఒంటరి పోరు ఓట్లు బాగా సాధించింది. కానీ ఒక స్థానంలో కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంలు టిడిపితో పొత్తు పెట్టుకుంటాయా లేదా అన్నది ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో జనసేనతో పొత్తుంది. ఇదే సమయంలో జనసేన ఏపిలో తెలుగుదేశంతో పొత్తుపెట్టుకుంది. జనసేన-టిడిపి కూటమి కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ కూటమిలో బిజెపి చేరుతుందా లేదా..? అన్నది సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి, జనసేనతో కలిసి సిపిఐ పని చేసేందుకు, పొత్తు పెట్టుకునేందుకు ఆసక్తి చూపుతోంది. తమకు ఫలానాకావాలని సిపిఐ అడిగినా పొత్తులో భాగంగా రెండు మూడు స్తానాలు ఇచ్చినా సర్దుకుపోయే అవకాశం ఉంది. ఒంటరిగా పోటీ చేయాలంటే రాష్ట్రంలో దాదాపు 25పైగా అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధం కావాలని గత అక్టోబర్, నవంబర్ నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో సిపిఐ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిలో వేచి చూసి దూరంలో బిజెపి అధిష్టానం వ్యవహరిస్తున్న టిడిపి కూటమితో పొత్తు ఉంటుందా ఉండదా అన్నది చెప్పలేని పరిస్థితి కామ్రేడ్‌లో ఉంది.

**16 శాసనసభ స్థానాలపై సిపిఎం కన్ను :** ఇతర పార్టీలతో పొత్తు లేకుండా రాబోయే ఎన్నికల బరిలో దిగితే 16 శాసనసభ స్థానాలు, మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని సిపిఎం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెల్లూరు, కర్నూలు, అరకు పార్లమెంట్ స్థానాలతో ≫7

### ప్రభుత్వ ఆధ్వర్యంలో 20న

# సెమీక్రిస్మస్ వేడుకలు

### హాజరుకానున్న సిఎం జగన్

**విజయవాడ డిసెంబరు 17 ప్రభాత వార్త ప్రతినిధి:** ఈ నెల 20న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కానున్నాదృష్ట్యా కార్యక్రమం విజయవంతం చేసేలా త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమిక్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 20వ తేదీన సెమిక్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలలో భాగస్వాములు కానున్నారన్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసే సుమారు 2,500 మందిచర్చి ఫాదర్లతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరు కానున్న దృష్ట్యా తగిన సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వేడుకల ప్రాంగణంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కార్పోరేషన్ అధికారులను సూచించారు. ప్రధాన వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు క్రైస్తవ సోదర సోదరీమణులు క్యాండిల్ లైట్ ను నిర్వహించనున్నారని ఇందుకు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అగ్ని మాపక పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు వేదిక పై ఆశీనులయ్యే రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లకు తగిన విధంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు అందజేయనున్నా దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ ఈఅధికారులను ఆదేశించారు. మైనార్టీస్ కమీషన్, ఏపి క్రిస్టమన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పోరేషన్, ఆర్సియం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ తదితర సంస్థల మత పెద్దలు, చర్చ్ ఫీదర్ల సమన్వయంతో క్రిస్మస్ వేడుకలు విజయంతం చేసేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఆదివారం నందిగామ సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రిమేరుగ తదితరులు

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చేఎన్నికల్లో వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజామద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,మంత్రులు మెరుగు నాగార్జున,జోగి రమేష్‌లు స్పష్టం చేసారు.రాష్ట్రంలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాల్లోను వైఎస్సార్సీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణపేదల ఇక్కట్లును గమనించి సంక్షేమపథకాల ద్వారా అండగా నిలిచిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం సామాజిక సాధికార యాత్ర జరిగింది.అనుహ్యంగా భారీగా నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి జనం తరలి వచ్చారు.వీరిలో అధికశాతం బిసి వర్గాలవారు,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు సంబంధించిన వారున్నారు.సాధికార యాత్రకు స్ధానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌పి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వైఎస్సార్సీ కార్యకర్తలు సామాజిక యాత్రకు వచ్చిన మంత్రులు,శాసనసభ్యులు ఘనస్వాగతం పలికారు. డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లలో సిఎం జగన్ అందించిన సహకారంతో రాజకీయంగా అత్యంత చైతన్యవంతమైన నందిగామ నియోజకవర్గంలో అనుహ్యమైన అభివృద్దిని సాధించామన్నారు.దాదాపు 30ఏళ్లగా టిడిపి ప్రాతినిధ్యంలో జరుగని అభివృద్ధి ఇక్కడ జరిగిందన్నారు.

100పడకల ఆస్పత్రి,ఆర్డీవో కార్యాలయం,గ్రామీణ ప్రాంతాల్లో అనేక సదుపాయాలు అందుబాటులో వచ్చాయనా న్నారు.రాజకీయంగా తప్ప గత ప్రజాప్రతినిధుల దుశ్చర్యలకు సీఎం జగన్ పాలనలో అడ్డకట్టపడిందన్నారు. సీఎం జగన్ సహకారంతో నందిగామ పట్టణాన్ని నవనందిగామగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఎన్టీఆర్(సీఎం)'రోడ్డును విజయవాడ బిసెంట్‌రోడ్డుకు దీటుగా తీర్చిదిద్దామన్నారు.గాంధీసెంటర్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దా మన్నారు, అభివృద్ధికి నోచని పట్టణాన్ని అత్యంత ప్రణాళికయుతంగా తీర్చిదిద్దామన్నారు. ప్రజా సహకారంతో తాము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డకట్టవేయాలని టిడిపి నాయకులు పలు కుట్రలు చేసారన్నారు.సీఎం జగన్ స్ఫూర్తితో ప్రజలు ఇచ్చిన ఆత్మస్థయిర్యంతో అభివృద్ధి కార్యక్రమాల్లో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.సభలో కీలక ప్రసంగం చేసిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ దేశంలోనే ముస్లింలకు రిజర్వేషన్ తొలిసారి కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు. తన తండ్రి ముస్లిముల సంక్షేమానికి తాను ప్రాధాన్యతను ఇచ్చామ న్నారు. గత ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ అయిన తనను ఉపముఖ్యమంత్రిగా చేసారన్నారు. తమ పార్టీద్వారా నలుగురు ముస్లిం ఎంఎల్ఏలను,ఎంఎల్‌సీలను గెలిపించు కున్నా మన్నారు.ముస్లిం మహిళా ఎంఎల్‌సీని శాసనమండలి ఉప చైర్మన్ చేసారు.రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో 55శాతం దాకా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అన్ని రంగాల్లో సాధికారితను కార్యచర ≫7

# అన్ని సీట్లలో వైఎస్సార్సీ గెలుపు

### మళ్లీ జగన్ సర్కార్ ఖాయం: మంత్రి మేరుగ నాగార్జున

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు పాలనలో 70 శాతానికి పైగా అవకాశం

### నందిగామ సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రులు



సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు హాజరైన అసంఖ్యా జనసందోహం

### రసాయన ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

### 9 మంది మృతి



**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఆదివారం తెల్లవారుఝామున ఘోర ప్రమాదం సంభవించింది. సోలార్ కంపెనీ భారీ పేలుడు సంభవించి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో ముగ్గురు గాయపడ్డారు. బజార్‌గావ్ గ్రామంలో సోలార్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ఉదయం షిప్టు కోసం 12 మంది మంది కార్మికులు విధులకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లోప్యాకింగ్ చేస్తుండగా రసాయన ద్రావణంలో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పేలుడు సంభవించి చుట్టుపక్కల ఉన్న కార్మికులు చెల్లాచెదురయ్యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నాగ్‌పూర్ ఎస్పీ హర్ష పోడార్మా మాట్లాడుతూ ప్రమాదసమయానికి అక్కడ 12 మంది కార్మికులు ఉన్నారని చెప్పారు. కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో ప్యాకింగ్ చేస్తున్న సమయంలో ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబం ధించి దర్యాప్తు జరుగుతోందని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని పేర్కొన్నారు.

వార్త, సోమవారం,18 డిసెంబరు 2023

వార్త

మనుషుల్ని యథాతథంగా అంగీకరించాలి. పలానా రకంగా ఉంటేనే అంగీకరిద్దాం అనికాదు.

-ఫ్రాంజ్ స్కూబర్ట్

# సంకీర్ణ కూటమికి ఎన్నికల పరీక్ష!

ఆర్థిక సంక్షోభంతో అంతర్జాతీయ సంస్థల ఆర్థిక తోడ్పాటు కోసం నిన్నమొన్నటి వరకూ దేశ విదేశాలు తిరిగిన దాయాది దేశం ఇప్పుడు ఎన్నికల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ దేశంలో ఎన్నికలు సకాలంలో నిర్వహించేటట్లు చూడాలని దాఖలుచేసిన పిటిషన్‌పై లాహోర్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎన్నికలు నిర్వహించాలని ఇచ్చిన తీర్పుపై కోర్టుధిక్కార పిటిషన్‌ను పిటిఐ నేతలు దాఖలు చేయడంతో ఇతర ప్రత్యేక అధికారులను ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణాధికారులుగా నియమించాలంటూ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కొట్టివేసింది. తాము ఏ సమయంలో అయినా సరే ఎన్నికల నిర్వహణకు సిద్ధమేనని పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ లాహోర్ హైకోర్టు ఉత్తర్వులను రద్దుచేయాలని ప్రత్యేక పిటిషన్ దాఖలు చేయడంతో పాక్ సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేసి ఎన్నికలకు సిద్ధం చేయాలని ఎన్నికల సంఘానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పదవీచ్యుతి ద్వారా గద్దెదిగిన ఇమ్రాన్ తనను గద్దెదించడంలో అమెరికా కీలకపాత్ర పోషించిందని, విదేశీ శక్తులు పనిచేసాయని కూడా అప్పట్లో ఆరోపించారు. అంతేకాకుండా ఇమ్రాన్ అరెస్టు తర్వాత పిటిఐ కార్యకర్తలు ఉద్రేకంతో మిలిటరీ స్థావరాలు కేంద్రకార్యాలయాలపైనా దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనలు పక్కనపెడితే ప్రస్తుతం పాకిస్థాన్‌లో 13 రాజకీయ పార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వం నడుస్తోంది వీటిలోప్రధానంగా పాక్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లిం లీగ్ నవాజ్ ఒక పార్టీ అయితే బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మరోటి. ఈరెండు పార్టీలతోనే ప్రధానంగా ఇమ్రాన్ స్థాపించిన పిటిఐ గట్టిపోటీ ఎదుర్కొంటున్నది. ఇమ్రాన్ హయాంలో చెలరేగిన ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, నగదు కొరత వంటి వాటిని విస్తృత ప్రచారం చేయడం, తోషాఖానా ఇతర అవినీతి కేసులను ప్రజల్లో విరివిగా ప్రచారం చేయడం ద్వారా పిటిఐ పార్టీని ప్రజల్లో చులకన చేయాలని ఇప్పుడున్న సంకీర్ణ కూటమి చూస్తోంది. అంతేకాకుండా గడచిన ఆరేళ్లలో పాక్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషించిందన్న అభియోగాలు కూడా పెరిగాయి. వీటన్నింటినీ తమకు అనువుగా మలుచుకోవడం ద్వారా తిరిగి ఎన్నికల్లో పోటీచేసి గెలిచేందుకు ప్రస్తుత సంకీర్ణ కూటమి గట్టి పట్టుదలతో ఉంది. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని, ఈనెల 20వ తేదీ నుంచే నామినేషన్లు స్వీకరిస్తారని 30వ తేదీవరకూ పరిశీలన జరిపి తర్వాత అనుమతించడం జరుగుతుందని పాక్ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 13నుంచి బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలోకి వెళతారు. ఫిబ్రవరి 8వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. భారత్ తరహాలోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగి ప్రస్తుతం ఉన్న 342 స్థానాలనుంచి ఆరు సీట్లుతగ్గి336 స్థానాలకు ఖరారయ్యాయి. 266 సాధారణ స్థానాలు, 60 స్థానాలు మహిళలు, పది సీట్లు ముస్లిమే తరులకు కేటాయించారు. అంతేకాకుండా సంకీర్ణ కూటమిలోని ప్రధానపార్టీ పిఎంఎల్ నవాజ్‌పార్టీ తన అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌ను ప్రకటిస్తే సంకీర్ణ ఒప్పందం ప్రకారం అధ్యక్ష పదవికి స్వర్గీయ ప్రధాని బేనజీర్ భుట్టో భర్త ఆసిఫ్ ఆలిజర్దారీని నిలిపేందుకు ఒప్పందాలుకూడా చకచకా జరిగిపోయాయి. పాక్‌లో ఇమ్రాన్‌కు ఎదురుగాలి ప్రారంభం అయినప్పటినుంచి సంకీర్ణకూటమి దూకుడుతో ఉంది. మొత్తం 172కేసుల వరకూ ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదయ్యాయి.కొన్నిసార్లు అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. వీటన్నింటినీ న్యాయస్థానాల్లో ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌కు పార్టీపరంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ నేత తప్పనిసరి అని చెప్పాలి. ఎన్నికల కమిషన్ ప్రకటనతో దేశంలోని పార్టీల్లో రాజకీయాలు జోరందుకున్నాయి. ఓ వైపు ఉగ్రవాదం ప్రోత్సహిస్తోందంటూ విదేశీ అగ్రరాజ్యాల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లకు తోడు దేశంలో కూడా ఉగ్రస్థావరాలు లెక్కకుమించి కొనసాగుతుండటం,ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే ఆర్థిక ఆంక్షల టాస్క్‌ఫోర్స్ గ్రే జాబితాలో పాకిస్థాన్‌ను ప్రకటించడం వంటిచర్యలతో దాయాదికి ఆర్థిక సంక్షోభం పెరిగింది. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల సౌలభ్యం మందగించింది. తరచూ ఇతోధికంగా సాయంచేసే సౌదీ అరేబియా,చైనా వంటి దేశాలు ముక్కుపిండి వసూలుచేసే దశకు రావడంతో పాక్‌కుఆర్థిక సంక్షోభం పెరిగింది. అందువల్లనే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటిసంస్థల ఉదారసాయంపైఎక్కువ ఆశలు పెట్టుకుని కొంతవరకూ సాధించుకోగలిగింది. అయినా కూడా పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి నిత్యావసరాలు పాక్‌లో చుక్కలనంటాయి. ప్రజల మన్ననలు పొందాలంటే ఇపుడు దాయాది పాలకులకు ద్రవ్యోల్బణం కట్టడిచేయడం, ధరలను అదుపుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యాలు. దేశంలో ప్రజల నుంచి ఎక్కువగా నిరసన వ్యక్తం అవుతున్నది కూడా వీటిపైనే. వీటిని ఎంత సాధ్యమైనంతగా కట్టడిచేసి ధరలను అదుపులోకి తీసుకురాగలిగితే ఆ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కడతారు. అలాగే పాకిస్థాన్ ప్రభుత్వ ఏర్పాటులో సైనిక ప్రమేయం కూడా ఎక్కువగానే ఉంటుంది. గతంలో జరిగిన పరిణామాలే ఇందుకు ఉదాహరణ.తిరుగుబాటులతో సైనిక ప్రభుత్వాలు నడిపిన రోజులను ఆ దేశ ప్రజలుఇప్పటికీ మరిచిపోరు. ప్రజాస్వామ్యయుతంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి ప్రజలకు మేలుచేసే ప్రజోపయోగ పథకాలు అమలుచేస్తేనే పాక్‌లో ఎన్నికైన ప్రభుత్వాలు మనగలుగుతాయి. ఆదిశగా పాలకులు ప్రతిపక్షాలు ఆలోచిస్తేనే దేశంలో బతికి బట్టకడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

రాజనీతిజ్ఞుడు అవకాశాన్ని సృష్టిస్తే, ఆ అవకాశం రాజకీయ నాయకులను తయారు చేస్తుంది.



జె.ఎస్.హిల్లర్డ్

ఇద్దరితోగాని, ముగ్గురితోకాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

## ప్రజావాక్కు



### చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ సహా పలునగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనావాసాలు, పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడం వల్ల అక్కడ గొడవలు,రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడి, మద్యం ద్వారానే కొన్నివేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చేఆదాయం మరింత పెరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు జనావాసాలు ఉన్న చోట మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావునా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలి. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్కువగా ఉంటున్నాయి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం కొత్తనిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-జి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ,అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు,లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.

-జి.రాములు, కృష్ణాజిల్లా

### సమన్వయ లోపం

గత దశాబ్దకాలంగా దేశంలో సాగిన బిజెపి పాలనకు ప్రత్యామ్నాయ ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎదగకపోగా అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లోకూడా అధికారం కోల్పోతుంది. దానికి సరైన పోల్‌మేనేజ్మెంట్ లేకపోవడంతోపాటుఅంతర్గత కుమ్ములాటలతో పాటు సమన్వయం లోపం కూడా ఉన్నది. ముఖ్యమైన ఇంకో కారణం కొత్తతరం నాయకులను ప్రోత్సహించకపోవడం కూడా ఒక కారణంగా ఉన్నది. దానికి ఉదాహరణగా రాజస్థాన్ ఉదంతాన్ని పేర్కొనవచ్చు. సచిన్ పైలెట్, జ్యోతిరాధిత్యసిందియా లాంటి యువ నాయకులకు బదులు కమల్‌నాథ్ లాంటి వృద్ధ నేతలను ముందుకు తేవడం కూడా ఒక బలమైన కారణంగా ఉంది. అంతేకాదు సెంట్రలిస్టిక్ పాలిటిక్స్ కూడా బలమైన కారణం. మరోవైపు నిక్కచ్చిగా ముఖ్యమంత్రి అభ్యర్థులను మారుస్తూ స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకుంటూ గెలిచిన అభ్యర్థి భజన్ లాల్ లాంటి మొదటిసారి శాసనసభ్యునిగా చేసి దూకుడు ప్రదర్శిస్తుంది అదే బిజెపి, కాంగ్రెస్ మధ్య ప్రధాన తేడా.

-భారత అవినాష్, జనగామ

### నిబంధనలు వర్తింపచేయాలి

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది.ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### ప్రజా సమస్యలపై స్పందించాలి

ఒకనాటి ఒక పాతిక సంవత్సరాల క్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్ని రంగాలతో పాటు సోషల్ మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది.ఏదిఏమైనా గ్రామాల్లోను, చిన్నపట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు,రైతులు,మహిళలు, విద్యార్థులు,పిల్లలు, ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని, సామాన్య ప్రజానీకం క్షేత్రస్థాయిలో పడుతున్న అనేక ఇబ్బందులను పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

# రైతుబంధులో ఆశిస్తున్న మార్పు ఏమిటి?

**రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేది కలో వెల్లడి చేసింది.కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం.**



డాక్టర్
తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ, మూడవ శాసన సభ ఎన్నికలు రైతు బంధు పథకం చుట్టూ తిరిగాయనే చెప్పాలి. రైతుబంధు ఎన్నికల ప్రధాన అస్త్రంగా మారింది కాబట్టే కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు రైతుబంధు పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని పోటీపడి పెంచేశాయి. రైతులకు పెట్టుబడి సహాయం అందించడానికి ఈ రైతుబంధు పథకాన్ని అప్పటి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు 2018లో ప్రారంభించారు.ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకి పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 69 లక్షల మంది రైతులు ప్రతిసంవత్సరం రెండు విడతలుగా పెట్టుబడి సహాయాన్ని పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి తరువాత కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుభరోసాలాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకి ప్రతి సంవత్సరం పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నాయి. రైతుబంధు పథకానికి ప్రారంభంలో దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. అయితే రైతుబంధు పథకం ఎందుకు వివాదస్పదమైంది? ఈ పథకంలో మార్పులు చేయాలనే డిమాండ్స్ వస్తున్నాయి. రైతుబంధు పథకం ఎందుకు విడతలుగా సంవత్సరానికి పదివేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. ఈపథకం అమలులో ఒక ఎకరం ఉన్న రైతుకంటే 10 లేదా అంతకంటే ఎక్కువ ఎకరాల భూమి ఉన్న రైతులకే పెద్దమొత్తంలో పెట్టుబడి సహాయం అందుతుందని ఆరోపణలు వస్తున్నాయి. కానీ వాస్తవంగా సన్నా చిన్నకారు రైతులకే పెట్టుబడి సహాయం ఎక్కువ మొత్తంలో అందాలి కానీ ఈ పథకం ద్వారా ఎక్కువ పెట్టుబడి సహాయం కావలసిన చిన్న రైతులకు తక్కువ సహాయం అందుతుంది. 2021-22లో వ్యవసాయశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారంగా 59.48 లక్షలమంది రైతులు తెలంగాణలో వ్యవసాయం చేస్తున్నారు. వీరిలో ఎకరం నుండి 5 ఎకరాల వరకు భూమి ఉన్నవారు 52.49 లక్షల మందిఅంటే 88.25 శాతం వీరికే రైతుబంధు పరిమితం చేయాలని అనేకమంది నిపుణులు సూచిస్తున్నారు కానీ ప్రభుత్వం ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి కలిగిన 6.99 లక్షల మంది రైతులకు కూడా రైతుబంధు వర్తింప చేయడం ఎందుకు అనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుబంధు ఇవ్వకుండా ఆరు లక్షలకు పైగా కౌలు రైతులకు రైతుబంధు వర్తింప చేస్తే బాగుంటుందనే సలహాలను కూడా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. రైతుబంధు పథకాన్ని పెద్ద రైతులకు భూస్వాములకి, అనుపస్థిత భూస్వాములకి పంటలు పండని వెంచర్స్‌కి, గుట్టలు కొండలు,




బీడు భూములకు, సాగుచేయని భూములకు కూడా పెట్టుబడి సాయం ఇవ్వటం వివాదస్పదమవుతుంది. రైతుబంధులో ఎలాంటి నిబంధనలు లేకపోవడం వలన అనర్హులు పెద్ద మొత్తంలో లబ్ది పొందుతున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. వందల ఎకరాల భూమి ఉన్న ఎమ్మెల్యేలు ఎంపిలు మంత్రులు, కారు రైతులకి కౌలుదారులకు రైతుబంధు పథకం ద్వారా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి.రైతుబంధు పథకం ప్రారంభమైన తర్వాత 11 పర్యాయాలు దరిదాపు 70 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసింది. ఈ పథకం ద్వారా పెట్టుబడి సహాయం పొందే రైతులు ఎవరైన ఉండాలి అనేది ప్రధానమైన అంశం.వ్యవసాయ సాగు వ్యయం పెరుగుతున్న ఈ సమయంలో పెద్ద రైతులు భూస్వాములను ఇలాంటి పథకంలో లబ్ధిదారులుగా మినహాయించి 5ఎకరాల వరకు భూమి ఉన్న రైతులను ఈ పథకం కింద లబ్ధిదారులుగా చేర్చివారికి ప్రస్తుతం ఇచ్చే పెట్టుబడి సహాయం పెంచడం వలన సన్న చిన్నకారు రైతులను మరింత బలోపేతం చేయవచ్చనే అభిప్రాయాలను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యక్షంగా సేద్యం చేస్తున్న రైతులకు సంస్థాగత రుణాలతో పాటు ప్రభుత్వాలు రైతుబంధు లాంటి ప్రత్యేక పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందించడం అనర్హులను తొలగించి రైతుబంధులాంటి పథకాన్ని సన్నాచిన్నకారు రైతులకే పరిమితం చేయాలనే వాదన బలంగా వినపడుతుంది. రైతుబంధు ద్వారా భూస్వాములకు వ్యవసాయం చేయని భూయజమానులు కూడా పెట్టుబడి సహాయం అందిస్తున్న ప్రభుత్వం వాస్తవంగా సేద్యం చేస్తున్న రైతులను ఎందుకు విస్మరిస్తుందనే విమర్శలు వచ్చినా కౌలు రైతులను రైతుబంధు పరిధిలోకి తీసుకురావాలనే సూచనలు వచ్చినా గతప్రభుత్వం పట్టించుకోలేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో దరిదాపుల 6 నుండి 8 లక్షల మంది కౌలు రైతులను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకొస్తామనే హామీని కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీ ఇచ్చినది. కాబట్టి రైతుబంధు పథకంలోకి కౌలు రైతులను కూడా తీసుకురావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పినా తెలంగాణ రాష్ట్రం రైతుఆత్మహత్యలలో దేశంలో నాలుగోస్థానంలో (మహారాష్ట్ర, కర్ణాటక,ఆంధ్రప్రదేశ్) నిలబడిందంటే రైతులకోసం ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు లక్ష్యమార్గంలో లేనట్లుగానే భావించాలి.గత ప్రభుత్వం చర్యల వలన తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిన మాట వాస్తవం. కానీ పంట కొనుగోలులో జాప్యం, పంటకు గిట్టుబాటు ధరలు లభ్యం కాకపోవటం, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు పెరగటంవలన వ్యవసాయం లాభసాటిగా మారలేదు. రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేదికలో వెల్లడి చేసింది.కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం. ●

# పర్యావరణ పరిరక్షణ ప్రకటనలకే పరిమితమా?

రుద్రరాజు

పర్యావరణ పరిరక్షణే మా ధ్యేయం, మన సుఖమయ జీవితానికి అన్ని సమకూర్చిన పర్యావరణాన్ని కాపాడుకుందాం. సుస్థిర అభివృద్ధి సాధిద్దాం. భూతాపం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం. కర్బన తటస్థీకరణ సాధిద్దాం అంటూ ప్రతీ పర్యావరణ సదస్సులోను గొప్పగొప్ప శపదాలు చేస్తూ ప్రపంచదేశాలు సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయి.సదస్సు పూర్తికాగానే ఆ సంగతి పక్కన పెట్టేస్తున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు. గత అయిదు దశాబ్దాలుగా గ్రీన్‌హౌస్ వాయువుల కట్టడికి ప్రపంచదేశాలు సమావేశం కావడం తీర్మానాలు,ప్రతిజ్ఞలు చేయడం పరిపాటిగా మారింది. అయితే వాస్తవంలో లక్ష్యాలు మాత్రం అలాగే నిలచి ఉంటున్నాయి. ఈ సందర్భంలో కాప్ 28వ సదస్సుకు దుబాయ్ వేదిక కావడంతో పారిస్ సదస్సు లక్ష్యాల సాధన ఈ వేదికపై సాధ్యంకాదనే నిట్టూర్పు అన్ని దేశాల్లో ఏర్పడింది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి చేయగల దేశంలో ఈ కాప్ సదస్సు ఏర్పాటు చేయడం అందునా ప్రపంచంలోనే అతిపెద్దచమురు కంపెనీ సీఈవో అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించడంపై ఎవ్వరికీ శిలాజ ఇంధనాల కట్టడిపై స్పష్టత వస్తుందని నమ్మకం ఏర్పడలేదు. ఇటువంటి సమయంలో 200 దేశాలకు పైబడి పాల్గొన్న ఈ 28వ కాప్ సదస్సులో శిలాజ ఇంధనాలకు స్వస్తి పలుకుదాం అనే సంయుక్త ప్రకటన చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. 2050 నాటికి దశలవారీగా శిలాజ ఇంధనాల వినియోగం పూర్తిగా వదలుకుని నెట్ జీరో స్థితికి చేరుకోవాలని ఈప్రకటన లక్ష్యం.అయితే శిలాజ ఇంధనాలు అనే వాటిలో బొగ్గుతోపాటు చమురు సహజ వాయువులు ఉన్నప్పటికీ ఈ సదస్సులో చేసిన ప్రకటనలో బొగ్గును మాత్రమే బూచిగా చూపించే ప్రయత్నం చేయడం పట్ల భారత్, చైనా వంటి దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఎందుకంటే 60 శాతం పైబడిన కర్బన ఉద్గారాలను విడుదలకు కారణమైన చమురు సహజ వాయువులను నామమాత్రంగా చూపిస్తూ 40 శాతం కారణమైన బొగ్గును ప్రధానంగా చూపడం అనేది కేవలం ధనిక దేశాల కుట్ర ఫలితమే అనే విమర్శ అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రావడం జరిగింది.పైగా ఈలక్ష్యం నెరవేరాలి అంటే బొగ్గు విషయాన్ని వేగంగా నియంత్రించాలి అని సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పడమే కాదు.నూతనంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల నిర్మాణం మీదప్రత్యేక ఆంక్షలు కూడా కొనసాగించాలని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొనాలని ప్రయత్నించినా చివరకు అభివృద్ధి చెందిన దేశాల నుండి వచ్చిన తీవ్ర అభ్యంతరాలు కారణంగా ఆ ప్రతిపాదనను పక్కనపెట్టారు. వేగంగా శిలాజ ఇంధనాల కట్టడి ప్రకటన చేసి చేతులుదులుపుకుంటే సరిపోదు. అంతే వేగంగా పునరుత్పాదక వనరులు వైపు అడుగులు వేయాలి. దీని కోసం పునరుత్పాదక ఇంధనవనరుల సామర్థ్యాన్ని 2030 నాటికి మూడురెట్లు పెంచాల్సిన అవసరాన్ని కూడా సదస్సులో నొక్కి చెప్పినప్పుడు ఆచరణలో దానికి అనుగుణంగా సాయం చేయవలసిన బాధ్యత మాదేఅనే విషయాన్ని మాత్రం ధనిక దేశాలు చెప్పలేదు. ధనిక దేశాల చర్యలు కారణంగా పేద దేశాలు నష్టపోతున్నాయి. ఈ నష్టాలను పూడ్చడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు విషయంలో గతంలోనే వచ్చిన ప్రతిపాదన మాత్రం ఈ సదస్సులో మొదటి రోజే చర్చకు రావడం కొంతలో కొంత సంతోషించదగ్గ విషయం. అయితే ఈ నిధికి ఇప్పటివరకూ ధనిక దేశాలు హామీ పడిన మొత్తం కేవలం 700మిలియన్ డాలర్లు. నష్టాన్ని భర్తీ చేసేందుకు యేటా 100 బిలియన్ డాలర్లు అవసరపడుతున్న స్థితిలో,అందులో 0.2 శాతం మాత్రమే. సమకూరిన నిధినే అద్భుతంగా చూపడం వలన ఎటువంటి ప్రయోజనం దక్కదు. అరకొర సహాయాన్ని అందించడం వలన నిధులు వృధా అవుతాయి తప్ప ఆశయం ఎప్పటికీ నెరవేరదు. 2030కల్లా యేటా వంద బిలియన్ డాలర్లు సమకూర్చాలన్న కొత్త లక్ష్యం నెరవేరితేనే పేద దేశాలకు ఈనిధి ఎంతోకొంత మేలుచేస్తుంది. మానవమను గడను ప్రమాదంలో పడవేస్తున్న వాతావరణ మార్పు, వివిధ రంగాలపై అది చూపుతున్న దుష్ప్రభావాన్ని లోతుగా చర్చించి, ఈ సదస్సు తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణలో చూసినప్పుడే నిర్దేశిత కాలంలో కర్బనతటస్థత సాధ్యంఅవుతుంది.ఈ సందర్భంలో ఆర్థికసాయం కోసం ధనికదేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం కాకుండా స్పష్టమైన విధానాన్ని రూపొందించాలన్న ఆఫ్రికన్‌దేశాల విజ్ఞప్తినీ ఈ సదస్సులో పరిగణనలోకి తీసుకోలేదు.ఎన్ని ఉపద్రవాలు సంభవించినా తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప వాతావరణ సమతూక స్థితిని కాపాడేందుకు సంపన్న దేశాలు ముందుకు రావడంలో నేటికీ సందేహిస్తూనే ఉన్నాయి.పెద్దదేశాల పరిస్థితే ఇలా ఉంటే చిన్న, సామాన్య దేశాలు ఉద్గారాల తగ్గింపుకోసం కోట్లాది డాలర్లను ఎలా కేటాయించ గలవు? సమావేశాల ముగింపు కార్యక్రమంలో విడుదల చేసిన ప్రపంచ లక్ష్యాలపై సంపన్న దేశాల పట్టే కనిపించింది. కొన్ని దశాబ్దాలుగా చర్చనీయాంశంగా ఉన్న సాధారణం కానీ విభిన్న బాధ్యతలు సంబంధితసామర్థ్యాల సూత్రం ఈసారి కూడా జిజిఎ లో చోటుచేసుకోలేదు.వాతావరణ ప్రమాద అంచనాలు రూపొందించడం,నివారణకు ప్రణాళికలు తయారుచేయ డం, అమలు చేయడం వంటి అంశాలు ఇప్పటికీ అస్పష్టంగానే ఉన్నాయి. నెట్ జీరో లక్ష్యసాధనకు అభివృద్ధి చెందిన దేశాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించిన 100 బిలియన్ డాలర్ల నిధిని ప్రకటనలతో సరి పెట్టకుండా ఆచరణలో చూపాలి. వాతావరణ మార్పులపై గత 27 సదస్సుల్లో కేవలం చర్చలు, తీర్మానాలు చేస్తూ కార్యాచరణలో మాత్రం పూర్తిగా వెనుకబడి ఉన్నాం. ఈ విషయంలో సంపన్న దేశాలే ప్రధానపాత్ర వహించాలి. అమలులో చిత్తశుద్ధి చూపించాలి. ●

# కొత్త పాలనలో విద్యారంగం మెరుగుపడేనా?

అశోక్ ధనావత్

తెలంగాణ స్వరాష్ట్రం అనేక ప్రజా ఉద్యమాల తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అయితే సుమారు పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన కనీస ఎమ్మెల్యేల సంఖ్యను 64 సీట్లతో అత్యధికంగా సీట్లు సాధించిన ఒకే ఒక పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించింది. అయితే అందరికీ కాకపోయినా రాష్ట్రంలో ఉన్న కొంతమందికి ఉన్న సందేహం ఏమిటంటే గత యేడాది బై ఎలక్షన్లలో కనీసం డిపాజిట్ దక్కని పార్టీ, క్షేత్ర స్థాయిలో చెప్పుకోదగ్గ కేడర్ కూడా లేని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో ఏవిధంగా ఒకే ఒకపార్టీ అత్యధిక మెజార్టీ ఎమ్మెల్యే సీట్లను గెలుచుకున్నదనేది.అయితే ఈవిజయానికి కారణం కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకత్వమేకాదు, తెలంగాణ విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్నవారు, పౌర హక్కుల నాయకులు, సంఘాలు,ఇంకా అనేక మంది మేధావులు. అయితే ఎన్నికలలో విజయానికి కారణం ఏమైనప్పటికీ ఎన్నికల హామీల లేక మేనిఫెస్టోలో ఇచ్చిన అనేక హామీలలో ఒకప్రధాన హామీ తెలంగాణలోని మండల పరిధిలో ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పిన హామీ. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం తెలంగాణలోని అన్ని మండలాల్లో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ అనేపేరుతో అత్యంత ఆధునిక ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాయి ప్రమాణాలతో,విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణ రాష్ట్రానికి విద్యారంగంలో కేవలం ఈ తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ మాత్రమేకాకుండా వాళ్లహామీ ప్రకారం చెప్పిన మూతపడ్డ ఆరువేల స్కూళ్లు, రాష్ట్రంలో ఎక్కడైతే ప్రైమరీ పాఠశాలలు లేవో ఆ గ్రామాలలో కనీస ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఇలా చెప్పుకుంటూపోతే వాళ్లు మేనిఫెస్టోలో చెప్పిన హామీలతోపాటు విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొనిరావాలి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇప్పుడే చెప్పడం కష్టం కానీ, వారి ఎన్నికల మేనిఫెస్టోని చదివితే పూర్తిగా కాకున్నా చెప్పుకోదగ్గ అవగాహన, ఆలోచన ఉంది అని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి కనీస సంక్షేమ దృష్టి ఉందని కూడా గ్రహించవచ్చు. అయితే మిగతా విషయాల మాట తర్వాత గాని ముందుగా చర్చించిన తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి ఇప్పుడే ఎందుకు మాట్లాడాలంటే కాంగ్రెస్‌పార్టీ దీన్ని ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన అంశంగా అనేక చర్చల్లో వాళ్ల తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర ప్రధాన నాయకులు అంతేకాకుండా వారి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ కూడా తెలంగాణలో ప్రచారంలో పాల్గొంటున్నప్పుడు పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీన్నిబట్టి కాంగ్రెస్ నాయకత్వం ప్రధానంగా చెప్పిన ఆరు గ్యారంటీలతోపాటు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కట్ట



డం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయాన్ని గ్రహించవచ్చు. తెలంగాణ రాష్ట్ర సమితి 2014 ఎన్నికల హామీలలో భాగంగా కేజీ టు పిజి ఉచిత విద్య, ప్రతిమండల పరిధిలో అందిస్తామని చెప్పారు. అయితే ఆ మాదిరిగానే ఈ మండలస్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం అందులో భాగంగానే కనిపిస్తుంది. ఏదిఏమైనా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలనుకునే ఆలోచన మంచిది. అయితే దానిని ఆచరణలో సాధ్యం చేయడానికి ఎటువంటి మార్గదర్శకాలు ఇప్పటికైతే అందుబాటులో లేవు. అయితే నిజంగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఈ పనిని చేయాలనుకుంటే దీని గురించి ఇప్పటి నుంచే పైలెట్ ప్రాజెక్టు కనీసం మొదలుపెట్టాలి.అంటే మొదటిగా ప్రతిజిల్లాలో ఎక్కడెక్కడ ఈ స్కూల్స్‌ని ప్రయోగాత్మకంగా తీసుకొని రావాలనుకుంటున్నారో ఆ మండలాలను యుద్ధప్రాతిపదికన మొదలు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే నిజానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హామీని అమలు చేయాలంటే వచ్చే విద్యాసంవత్సరం నుంచి మొదలు పెట్టాల్సివస్తుంది. అనగా జూన్ లేదా జులై నెలలో విద్యాసంవత్సరం మొదలవుతుంది. అందుకుగాను కనీసం ఇప్పటినుంచిమొదలు పెడితే యేయే ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ఈ పాఠశాలలను మొదలు పెట్టవచ్చు అనేది ప్రభుత్వం వద్ద ఓ ప్రణాళికఉంటుంది. వచ్చే 2024-25 విద్యాసంవత్సరం అంటే జూన్ లేదా జులై అనుకున్న ప్రభుత్వానికి కనీసం ఆరు నెలలు మాత్రమే సమయం ఉంది. ఈసమయంలో ఏయే మండలాలలో ఈ పాఠశాలలను మొదటి విడతగా నిర్మించాలోఅనేది గుర్తించాలి. అంతేకాకుండా పాఠశాల కట్టడానికి ప్రదేశాన్నికూడా నిర్ణయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలను నిర్మిస్తామంటున్నారు. కాబట్టి ఎటువంటి సౌకర్యాలుంటాయి అనేవి ఈ ప్రభుత్వ మార్గదర్శకాలలో విద్యాశాఖ పూర్తిగా పొందుపరచాలి. ఇంకా మండల పరిధిలో కేవలం ఒకటే పాఠశాల కాబట్టి ఈపాఠశాలలో ప్రవేశం పొందాలంటే ఎటువంటి అర్హతలు ఉండాలనేది విద్యార్థి,వారి తల్లిదండ్రులకు తెలియచేయాలి. ప్రధానోపాధ్యాయులను, టీచర్స్ ఇంకా ఇతర సిబ్బందిని కూడా భర్తీ చేయవలసి ఉంటుంది. దీనితోపాటు అనేక పాలనాపరమైన సమస్యలను కూడా అధిగమించాల్సి ఉంటుంది.ఇది ఇప్పటి నుంచి మొదలుపెట్టకపోతే సమస్య ఎక్కడ వస్తుందంటే 2024-25 విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలలను అందుబాటులోకి తీసుకొనిరాలేరు. దానిని మరింత నిర్లక్ష్యం చేయడం. ఈ ప్రతిష్టాత్మకమైన కాంగ్రెస్‌పార్టీ హామీ కేవలం 2024-25లో ప్రాథమిక పాలనాపరమైన పనులు మొదలు పెడితే అది 2025-26 విద్యాసంవత్సరానికి అక్కడక్కడైనా కొన్ని మండలాలలో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీకి ఈ సమస్య పెద్దగా అనిపించకపోవచ్చు. కానీ ప్రస్తుతానికి తెలంగాణలోఉన్న నిరుద్యోగ సమస్య ప్రత్యేకంగా డిఎస్సీ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలతోపాటు, కొత్తగా ఈ పాఠశాలల్లో కూడా కొంతమేరకు ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించవచ్చు. అంతేకాకుండా కేజీ టు పిజీ విద్య అని చెప్పి అమలు చేయలేకపోయినా టిఆర్ఎస్‌పార్టీ, ఇప్పుడే అదే మాదిరిగా తీసుకువచ్చిన మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అని ప్రకటించిన కాంగ్రెస్ ఈప్రాజెక్టును వెంటనే మొదలు పెడితే కాస్తో కూస్తో కొంత మెరకైనా విద్యారంగం బాగుపడుతుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్ఛేంజి ప్రారంభం




## సూరత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల వ్యాపార కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంప్రారంభించారు. సూరత్ డైమండ్ ఎక్ఛేంజిగా పేరున్న ఈ కాంప్లెక్స్ ప్రపంచంలోనే అతిపెద్దదయిన అత్యాధునికఅంతర్జాతీయ వజ్రాలు, ఆభరణాల వ్యాపార కేంద్రంగా నిలుస్తోంది. 67 లక్షల చదరపు మీటర్ల వైశాల్యంలో ఈభవనాన్ని నిర్మించారు. సూరత్ నగరానికి సమీపంలోనే ఉన్న ఖాజోడ్‌గ్రామంలో ఈ కాంప్లెక్స్‌ను 35 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో నిర్మించిన ఈభవనం అమెరికా రక్షణరంగ కేంద్రం పెంటగాన్‌కంటే పెద్దది అని అంచనా. డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ నగరంలో ఈభవనం ఉంది. ఈ ప్రాంతం అతిపెద్ద వ్యాపార జిల్లాగా కూడా మారుతోంది. ఎందుకంటే ఇక్కడే గుజరాత్ ఇంటర్నేషనల్‌ఫైనాన్స్ టెక్‌సిటీ లేదా గిఫ్ట్‌సిటీని నిర్మించారు. ప్రధానిమోడీకి అత్యంతప్రతిష్ఠాత్మకంగా మారిన ఈ కేంద్రం నిర్మాణానికి ప్రధాని ఎంతో చొరవచూపించారు. అంతర్జాతీయ డిజైన్ పోటీల్లో మోర్ఫోజెనిసిస్ సంస్థ ఈ డిజైన్‌ను దక్కించుకుంది. పంచతత్వ ఆలోచనల ఆధారంగా ఐదు మూలాలను ఎంపికచేసుకుని ఈ కేంద్రం నిర్మాణంచేసారు. జాతీయ అంతర్జాతీయ వ్యాపారులకోసం సూరత్ డైమండ్ ఎక్ఛేంజిలో 4500 వరకూ కార్యాలయాలు ఉంటాయి. ప్రాజెక్టు సిఇఒ మహేష్ గధావి మాట్లాడుతూ కొత్త భవన కాంప్లెక్స్ వేలాది మందికి ఆశ్రయం కల్పిస్తుందని, ప్రయాణాలుచేసేవారికి, కొన్నిసార్లు రోజువారి ముంబయికి వెళ్లివచ్చేవారికి కూడా అనువుగా ఉంటుందని చెప్పారు. రిక్రియేషనల్ జోన్; 20 లక్షలచదరపు అడుగుల పార్కింగ్‌ప్రాంతంతో ఉంది. సూరత్ వజ్రాల వ్యాపారం భారత్; బ్రిటన్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో వాణిజ్యసంబంధాలను కొనసాగిస్తోంది. అరేబియా కోస్తాతీరంలో అతిముఖ్యకేంద్రంగా విరాజిల్లుతోందని మహేష్ చెప్పారు. కంపెనీలచట్టం సెక్షన్ 8 ప్రకారం రిజిష్టరుచేసారు. డైమండ్ ఎక్ఛేంజిని మరింతగా ప్రోత్సహించేందుకు వీలుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది.



# యుద్ధంతోనే బందీల విడుదల సాధ్యం: నెతన్యాహు

**జెరూసలెం, డిసెంబర్ 17:** హమాస్‌తో యుద్ధ విరమణ గురించి ఇజ్రాయెల్ ఏ మాత్రం ఆలోచించడం లేదు. సంపూర్ణ విజయం సాధించే వరకు యుద్ధాన్ని కొనసాగిస్తామని ఆ దేశ ప్రధాని నెతన్యాహు తెగేసి చెప్పారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బందీలను సురక్షితంగా ఇళ్లకు చేర్చేందుకు తీసుకొంటున్న దౌత్య సైనిక చర్యల తీవ్రతను ఇజ్రాయెల్ ఏ మాత్రం తగ్గించబోదన్నారు. విజయం సాధించడానికి సైనిక పరమైన ఒత్తిడి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. తమ వ్యూహంతో 100 మంది బందీలను సురక్షితంగా వారి వారి నివాసాలకు చేరుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికే బందీల విడుదలపై చర్చలకు పిలుపులు వచ్చాయని నెతన్యాహు తెలిపారు. ఈ చర్చల్లో సైనిక చర్య ఒత్తిడే కీలక పాత్ర పోషిస్తుంది. అదే లేకపోతే చర్చలపై మా పట్టు ఉండదు అని పేర్కొన్నారు. గాజాలో హమాస్‌కు చెందిన 200 స్థావరాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. ఈ క్రమంలో తమ పారాట్రూప్ దళాలు గాజాలోని షిజైయ పట్టణంలో హమాస్ వినియోగిస్తున్న పలు అపార్ట్‌మెంట్లపై దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది.

ఈ సందర్భంగా పలు ఆయుధాలు, సైనిక పరికరాలను స్వాధీనం చేసుకొన్నారు. దక్షిణ గాజాలో హమాస్ కీలకమైన ఆయుధ డంప్‌గా వాడుతున్న ఇంటిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి నిర్వహించింది. ఇజ్రాయెల్‌కు చెందిన 646 బ్రిగేడ్ యూఎన్‌రా సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో ఓ ఆయుధ తయారీ పరికరాలను గుర్తించింది. వీటిని రాకెట్ల తయారీకి వాడుతున్నట్లు గుర్తించారు. ఇదే పాఠశాలలో ఓసొరంగ ద్వారంకూడా ఉండటం గమనార్హం.



## అయోధ్యలో ప్రతిష్ట వేళ రద్దీ నివారణపై ట్రస్టు ఫోకస్!

**లక్నో, డిసెంబర్ 17:** రామమందిర ప్రతిష్ఠ నేపథ్యంలో అయోధ్యలో ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి. 2024 జనవరి 22న జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యికి పైగా రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావద్దని రామ మందిర ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ విజ్ఞప్తి చేశారు. జనవరి 22న అయోధ్యకు వచ్చే బదులు భక్తులు తమ సమీపంలోని మందిరాల్లోనే ప్రత్యేక పూజలు చేయాలని రాయ్ సూచించారు. నగరంలో రద్దీని నివారంచడం కోసమే తాము ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు వచ్చే భక్తుల కోసం సాధారణ భోజనం, నిద్రించడానికి స్థలం, విడిది కేంద్రాల వంటి కనీస వసతులను అందుబాటులో ఉంచేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మందిర నిర్మాణం పూర్తికావడానికి మరో రెండేళ్లు పట్టవచ్చని వివరించారు. పవిత్ర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అయోధ్య ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతోంది.

# లిబియాలో పడవ మునిగి 60 మందికి పైగా మృతి!



**ట్రిపోలి, డిసెంబర్ 17:** డజన్ల కొద్దీ వలసదారులతో ఐరోపాకు బయలుదేరిన ఓ పడవ లిబియా తీరం వద్ద సముద్రంలో బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 60 మందికిపైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జవారా పట్నం తీరంలో వచ్చిన బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు తెలిపారు. తాజా ఘటన జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితాన్ని ఆశిస్తూ చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి ఐరోపా దేశాలకు వలస వెళుతుంటారు. అలాంటి వారంతా ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల నుంచి యేటా వేలాది మంది ఐరోపాకు వలసపోతున్నారు. వారికి లిబియా ప్రధాన రవాణా కేంద్రంగా మారింది. దశాబ్దాల పాటు పాలించిన నియంత గడాఫీ మరణం తర్వాత ఈ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇక్కడి భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో ఐరోపాకు చేరుకోవాలనుకుంటున్న వారంతా ఈ దేశ తీరం నుంచే బయల్దేరుతున్నారు. ఐఒఎం అధికార ప్రతినిధి చెప్పిన వివరాల ప్రకారం ఈ యేడాదిలోనే ఇప్పటి వరకు దాదాపు 2,250 మంది మరణించినట్లు తెలుస్తోంది.

మరోవైపు మానవ అక్రమ రవాణాదారులకు లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రియా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే వారిని ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వీరిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. అలాగే వీరిపై అత్యాచారం వంటి ఘోరాలు జరుగుతున్నాయి. పైగా దేశాన్ని విడిచి వెళ్లేటప్పుడు వారి వద్ద ఉన్న డబ్బు లాక్కుంటున్నట్లు ఐక్యరాజ్యసమితి నియమించిన అధికారుల బృందం గుర్తించింది.

# పార్టీ ఓటమిని ఊహించలేదు

## కాంగ్రెస్ నేత చిదంబరం



**కోల్‌కతా, డిసెంబర్ 17:** చత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ఊహించలేదని ఆ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది పార్టీకి ఆందోళనకర అంశమన్నారు. ప్రతి ఎన్నికకు తుది సమరంవలె భావిస్తూ బిజెపి పోరాడుతోందని, ఈ విషయాన్ని విపక్షాలు గ్రహించాలని సూచించారు. ఒక ఇంటర్వ్యూలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విజయం సాధించడంబిజెపిలో ఉత్సాహం నింపింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరాజయం మాత్రం ఊహించలేదు. ఇది పార్టీకి ఆందోళన కలిగించే అంశం. ఈ బలహీనతను అగ్రనాయకత్వం పరిష్క రిస్తుందని విశ్వసిస్తున్నాను అని చిదంబరం పేర్కొ న్నారు. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ లోనూ పార్టీ ఓటు బ్యాంకు మాత్రం చెక్కుచెదరలేద న్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఇది 45 శాతానికి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఎదు ర్కొనే వ్యూహ రచనకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా డిసెంబర్ 21న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానున్నట్లు ఆపార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరగనుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలతో పాటు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రపై ప్రధానంగా చర్చించ నున్నట్లు సమాచారం. మరోవైపు సీట్ల పంపకమే ప్రధాన అజెండాగా విపక్షాల కూటమి ఇండియా నాలుగోసారి సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది.

# లోక్‌సభ సంఘటన మూలాలను రాబట్టాల్సిందే



## భద్రతా వైఫల్యం సంఘటనపై స్పందించిన ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై ప్రధానిమోడీ స్పందించారు. ఈ సంఘటన అత్యంత తీవ్రమైనదని, లోతుల్లోకి వెళ్లి విచారణ చేయాల్సిన అవసరం ఉందని, ఎవరి ప్రమేయం ఉందన్నది బయటికి రావాలని ఈ సంఘటనపై చర్చఅనవసరమని పేర్కొన్నారు. భద్రతా వైఫల్యం సంఘటనలో పోలీసులు ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు విచారణచేస్తున్నాయని, లోక్‌సభ స్పీకర్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని, తెరవెనుక ఏ శక్తులు ఉన్నాయన్నది బయటికి రావాలని, వారి లక్ష్యాలు ఏమిటన్నది కూడా తెలియాలని మోడీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై చర్చలు కొనసాగించడం అనవసరమని సమగ్ర విచారణ అవసరమని అన్నారు. బుధవారం లోక్‌సభ సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూసుకురావడం వెనువెంటనే గ్యాస్ గొట్టాలను విడుదలచేసి పసుపురంగు గ్యాస్‌ను విడుదలచేసిన సంఘటన తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. వెనువెంటనే ఎంపిలు ఆగంతకుడిని పట్టుకుని భద్రతా సిబ్బందికిఅప్పగించారు. అలాగే పార్లమెంటు బయట మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గురుగ్రామ్‌లో ఒకరిని, హర్యానాలో ఒకరిని అరెస్టులుచేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై విపక్షాలు పట్టుబట్టాయి. అయితే పట్టుబడిన ఆగంతకులు మాత్రంమణిపూర్‌లో హింస,నిరుద్యోగం, రైతుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలనిరోధక చట్టం, ఉగ్రవాద వ్యతిరేక చట్టం, ఐపిసిలోని వివిధ సెక్షన్లకింద వారిపై కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ప్రధానమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ సంఘటనపై నోరువిప్పాలని పట్టుబట్టిన విపక్షాలకు ప్రధానిమోడీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చర్చ అనవసరమని, సంఘటనకు తెరవెనుక మూలాలు రాబట్టాలని అందరూ సహకరించాలనికోరారు.

## పార్లమెంట్‌లో చొరబాటు ఘటన..

# కాల్చేసిన ఫోన్లను గుర్తించిన పోలీసులు



**న్యూఢిల్లీ / జైపూర్, డిసెంబరు 17:** పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన ఘటనలో ఆరుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న లలిత్‌ఝా, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ధ్వంసంచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం ఉదయం కాలిపోయిన ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనానంతరం లలిత్ ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు పారిపోయి ఆ తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం విదితమే.

పార్లమెంట్‌లో అలజడి తర్వాత లలిత్ ఝా రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా త్రిశాంగ్య అనే గ్రామానికి వెళ్లాడు. అక్కడే ఓ చిన్న హోటల్‌లో బస చేసిన తన స్నేహితుడు మహేశ్ కుమావత్‌ను కలిశాడు. తర్వాత ఇద్దరుకలిసి పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనలకు పాల్పడిన నలుగురి ఫోన్లతో పాటు మరికొన్ని ఆధారాలను కాల్చేశారు. ఘటనకు ముందు నలుగురినుంచి ఫోన్లు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో లలిత్‌తెలిపాడు. మహేశ్ కుమావత్ బస చేసిన హోటల్‌కు దగ్గర్లో కాలిపోయిన ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

గత బుధవారం మనోరంజన్, సాగర్‌శర్మ అనే ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభ చాంబర్‌లోకి దూకగా.. నీలమ్, అమోల్ షిందే అనే మరో ఇద్దరు పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ ఘటన మొత్తాన్ని లలిత్ విడియో తీసి సామాజిక మాధ్యమాల్లో వాటిని వైరల్ చేయాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన తన మిత్రుడు సౌరవ్ చక్రవర్తికి పంపాడు. అనంతరం రాజస్థాన్ వెళ్లి ఆధారాలను ధ్వంసం చేసి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

## సార్వత్రిక ఎన్నికల కార్యాచరణకోసం

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** సార్వత్రిక ఎన్నికలకు వ్యూహరచన, కార్యాచరణనురూపొందించేందుకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఈనెల 21వ తేదీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నది. బిజెపిని గద్దెదించేవిధంగా క్షేత్రస్థాయినుంచి ప్రచారానికి కార్యాచరణను రూపొందించేందుకు వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చలు జరపుతారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈసమావేశానికిముందు 19వ తేదీ ఇండియా కూటమి పార్టీల సమావేశం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. ఈసమావేశం కేవలం సీట్ల పంపకాలు, ప్రచారంపైనే ఉంటుంది. అలాగే రెండో విడత భారత్‌జోడో యాత్రను 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే నిర్వహిస్తారని కూడా వినవస్తోంది. నిరుద్యోగం పెరుగుదల, ధరల పెరుగుదలపైనే ఎక్కువగా కాంగ్రెస్ యాత్ర కొనసాగుతుంది. తూర్పునుంచి పశ్చిమ రాష్ట్రాలమీదుగా జరిగే యాత్ర హైబ్రిడ్ మోడ్‌లో ఉంటుంది. యాత్రకు సంబంధించి ఈ సమావేశంలో కూడా తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికిముందుగానే ఇండియా కూటమి పార్టీలు 19వ తేదీ మధ్యాహ్నంమూడు గంటలకు సమావేశం అవుతాయి. కీలక అజెండా ఈ సమావేశంలో కేవలం పార్టీలమధ్య సీట్ల పంపకం మాత్రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పార్టీలన్నీ ఉమ్మడిగానే ప్రచార ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించాయి.

# పూజారిని చంపి కళ్లు పెకలించిన దుండగులు

**గోపాల్‌గంజ్, డిసెంబరు 17:** బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో ఒక పూజారిని కాల్చి చంపడంతో పాటు ఆతని కళ్లనుసైతం పెకలించిన సంఘటన గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. ముందురోజు రాత్రి సమీపంలోని ముళ్లపొదలనుంచి ఆతని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆతని ప్రైవేటు భాగాలపైనా తీవ్ర స్థాయి గాయాలయినట్లు తెలిపారు. 32 ఏళ్ల మనోజ్‌కుమార్ పూజారిగా కొనసాగుతున్నాడు. సోమవారం రాత్రినుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు తెలిపారు. పూజారి శరీరం బయట పడగానే గ్రామంలో ఘర్షణలు లేచాయి. పోలీసులు నిర్లక్ష్యం వల్లనే ఈసంఘటన జరిగిందని స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.


## వచ్చే మేనెల నుంచే అయోధ్యలో

# కొత్త మసీదు నిర్మాణం

**లక్నో, డిసెంబరు 17:** అయోధ్యలో నిర్మించ తలపెట్టిన కొత్త మసీదు వచ్చే ఏడాది మేనెల నుంచి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తుందని తెలుస్తోంది. అయోధ్యలోని రామమందిర ట్రస్టు మసీదు స్థానంలో కొత్త మందిరం నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇండో ఇస్లామిక్ కల్చురల్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కొతనత మసీదును అయోధ్యలోని ధన్నిపూర్‌లో నిర్మించనున్నారు. అంతేకాకుండా విభిన్న రాష్ట్రాలు, దేశాల్లో ఇన్‌ఛార్జిలను నియమించి ఫిబ్రవరినుంచి నిధుల సమీకరణకు ఉపక్రమించనున్నారు. శతాబ్దకాలం క్రితంనాటి మసీదు స్థానంలోనే సుప్రీంకోర్టు తీర్పుతో అక్కడ రామమందిరం నిర్మాణం జరుగుతోంది. అంతేకాకుండా అయోధ్యలోనే మరొక ప్రాంతంలో ప్రత్యామ్నా యంగా మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించా లని కూడా ఆదేశించింది. ఇండో ఇస్లామిక్ ఫౌండేషన్ చీఫ్‌ట్రస్టీ జుఫార్ ఫరూఖీ మాట్లాడుతూ మసీదు తుదివిడత డిజైన్ ఫిబ్రవరి మధ్యస్తం నాటికిసిద్ధం అవుతుందని, పాలనాపరమైన ఆమో దానికి పంపిస్తామని, ఫిబ్రవరిలోనే సైట్ ఆఫీసును కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేస్తామని చెప్పారు. అన్నీ పూర్తిచేసి వచ్చే మేనెలనుంచి మసీదునిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహ్మద్ బిన్ అబ్దుల్లా అయోధ్య మసీదు నిర్మాణంలో జాప్యానికి కారణం డిజైన్‌లో పలు మార్పులు సవరణలు తీసుకురావడమేనని చెప్పారు. ముందుగా అనుకున్నట్లు 15 వేల చదరపు అడుగులు కాకుండా 40 వేల చదరపు అడుగుల్లో ఈ మసీదును నిర్మించాలని నిర్ణయించామన్నారు.

ఐఐసిఎఫ్ అంతకుముందు డిజైన్‌కాకుండా మరింత గొప్ప డిజైన్‌ను ప్రతిపాదించిందని చెప్పారు. అవసరమైతే క్రౌడ్ ఫండింగ్‌కు కూడా వెళవచ్చని ఫరూఖీ చెప్పారు. ఇప్పటికే మసీదుకు సంబంధించిన మాప్ మొత్తం భవనాలు, మసీదుతో కూడిన మ్యాప్‌లను అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీకి 2021లోనే పంపించామని, ఈ ఏడాది మార్చిలో ఆమోదం తెలిపిందన్నారు.


# కేరళలో కొవిడ్ కొత్త వేరియంట్ ఉధృతి



## దక్షిణాది రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆందోళన

**తిరువనంతపురం, డిసెంబరు 17:** కరోనా మహమ్మారి దాదాపుగా అంతరించిపోయిందనుకుంటున్న తరుణంలో ఇపుడిపుడే కొత్తకొత్త వేరియంట్లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో మరోసారి కొవిడ్‌కేసుల్లో పెరుగుదల కనిపిస్తోంది. కేరళలో కొత్త వేరియంట్‌కూడా నమోదయింది. కేరళలో వెలుగుచూసిన ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ తొలిసారి అమెరికాలో గుర్తించగాప్రస్తుతం చైనాలో భారీగా కరోనా కేసులు నమోదుకావడానికి కారణం అయింది. అయితే మనదేశంలో మాత్రం తొలిసారి ఈ జెన్‌వన్ వేరియంట్‌ను గుర్తించారు. జెన్‌వన్ సబ్ వేరియంట్‌ను బిఎ2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ మొదటిసారిగా సెప్టెంబరులో అమెరికాలో గుర్తించారు. ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ కేరళలో వెలుగులోకి రావడంతో దక్షిణాదిరాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనగా ఉంది. కొవిడ్‌సబ్ వేరియంట్ జెఎన్‌వన్‌ను ఈనెల 8వ తేదీ కేరళలో గుర్తించారు. 79 ఏళ్ల మహిళలో లక్షణాలు కనిపించడంతో ఆమె శాంపిల్లుతీసి ల్యాబ్‌కు పంపించి పరీక్షించగా కొత్తవేరియంట్ బయటపడింది. ఈవేరియంట్ వేగంగా వ్యాప్తిచెందడంతో పాటు మనుషుల రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నదని వైద్యులు తెలిపారు. గతంలో సింగపూర్‌లో కూడా జెఎన్‌వన్ వేరియంట్ కేసును గుర్తించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తిలో కూడా ఈవేరియంట్ బయటపడింది. తర్వాత దేశంలో ఎక్కడా వెలుగులోకి రాలేదు. తాజాగా కేరళలో వెలుగుచూడటంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వెంటనే అప్రమత్తం అయింది. కొవిడ్ వేరియంట్ బిఎ.2.86కు ఉపవేరియంట్‌గా జెఎన్‌వన్‌ను చెపుతున్నారు. ఇప్పటివరకూ ఆసుపత్రిలో చేరడంకానీ, తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం కానీ కేసులురాలేదని ఇన్సాకాగ్‌చీఫ్ ఎన్‌కె అరోరా తెలిపారు. ఇదిలా ఉంటే ఏడునెలల తర్వాత భారత్‌లో కొవిడ్‌కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఈ జెఎన్‌వన్ కూడా విస్తృతం అవుతోంది.

# ప్రచారంలో వివేక్ దూకుడు



## ఆరు రోజుల్లో 42 ఈవెంట్లు

**వాషింగ్టన్, డిసెంబర్ 17:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఆరు రోజుల్లో ఏకంగా 42 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు యూఎస్ఏ టుడే సంస్థ వెల్లడించింది. వచ్చే వారం కూడా 38 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఆయన మిగిలిన వారి కంటే చాలా ముందున్నట్లు పేర్కొంది. ప్రచారంలో అంత ఉత్సాహంగా ఎలా పాల్గొంటున్నారన్న ప్రశ్నకు స్పందించిన వివేక్ తన సభలకు వస్తున్న ప్రజల నుంచే ప్రేరణ పొందుతున్నట్లు తెలిపారు. నా ప్రచార కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రజలను చూస్తుంటే ఎంతో శక్తి లభిస్తోంది. దేశం పట్ల వారికున్న శ్రద్ధే నన్ను ప్రోత్సహిస్తోంది. సామాజిక మాధ్యమాలు, టెలివిజన్ ప్రసారాలతో కూడా ఈ స్థాయి ప్రచారం అసాధ్యం. విరాళాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం కంటే పిజ్జా అవుట్‌లెట్లలో ప్రజలతో సంభాషించడం మేలని భావిస్తున్నా. మనం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలతో మమేకం కావడానికి ఇదే సరైన మార్గం. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నా ఎన్నికపై పూర్తి విశ్వాసం ఉంది అని వివేక్ తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అయిదుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వారిలో భారతీయ అమెరికన్లు వివేక్ రామస్వామి, నిక్కీహేలీతోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డీశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ కూడా పోటీలో ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను రాజకీయ అడ్డాలుగా మార్చిన ప్రభుత్వం

## సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి సంక్షేమ పథకాల రద్దు దుర్మార్గం

## అంగన్‌వాడీలపై మంత్రుల వ్యాఖ్యలు సిగ్గుచేటు

## మీడియా సమావేశంలో తెలుగుమహిళ నాయకురాలు పొదిలి లలిత ఆరోపణ



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను వైకాపా ప్రభుత్వం రాజకీయ అడ్డాలుగా మార్చివేసిందని తెలుగు మహిళ నాయకురాలు పొదిలి లలిత ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు 18,301 అంగన్‌వాడీ కేంద్రాలను నూతనంగా నిర్మించి 40లక్షల మందికి లబ్ధిచేకూర్చితే జగన్‌రెడ్డి అంగన్‌వాడీలను నయవంచన చేశారని ఆమె దుయ్యబట్టారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో లలిత మీడియాతో మాట్లాడారు. 'నాడు-నేడు' పేరుతో అంగన్‌వాడీలకు రంగులు వేయటం తప్ప జగన్‌రెడ్డి చేసింది ఏమీలేదన్నారు.. జగన్‌రెడ్డి తన విలాసాలకు ఖర్చుచేస్తారుకానీ, అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు తీర్చలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలోని మంత్రులకు అంగన్‌వాడీలపై ఎందుకింత కక్ష? అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం తెలంగాణ కంటే ఎక్కువ న్యాయంచేస్తానని జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో 2018లో రూ.4,500 ఉన్న అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.10,500, సహాయకులకు రూ.2,950 ఉన్న జీతాన్ని రూ.6 వేలకు పెంచారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో జగన్‌రెడ్డి ఏం చేశారని నిలదీశారు.. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి సంక్షేమ పథకాలు రద్దుచేస్తారా? అని నిలదీశారు.. జగన్‌రెడ్డి వీరికి పెంచిన రూ.వెయ్యితో రూ.11వేల జీతం అంగన్‌వాడీలకు నెల మొత్తం సరిపోతుందా? అని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర ధరలతో చాలీచాలని జీతాలతో ఎలా బతకాలని అన్నారు. అంగన్‌వాడీలు ఒళ్లుబలిసి ధర్నాలు, సమ్మెలు చేస్తున్నారని మంత్రులు మాట్లాడటం దుర్మార్గం అని అన్నారు.. సిఎంగా మంత్రులను కట్టడి చేయాల్సిన బాధ్యత జగన్‌రెడ్డిపై లేదా? అని ప్రశ్నించారు. ఇదేనా మహిళలకు జగన్‌రెడ్డి ఇస్తున్న గౌరవం అని అన్నారు. ప్రభుత్వంలోని మహిళామంత్రులు ఎక్కడికి పోయారని, కనీసం స్పందించటం లేదన్నారు.


**నాసిరకం పౌష్టికాహారం:** అంగన్‌వాడీల్లో ఇస్తున్న నాశిరకం పౌష్టికాహారం తిని పలువురు ఆసుపత్రి పాలవుతున్నా జగన్‌రెడ్డికి పట్టటం లేదన్నారు.. ఈ నాశిరకం ఆహారం తింటే, బాలింతలు,పిల్లలు ఏమవుతారో ఒక్కసారైనా సిఎం ఆలోచించాల న్నారు. పసిబిడ్డల ఆరోగ్యాలతో ఆటలాడొద్దని హెచ్చరిస్తున్నామన్నారు. వలంటీర్లతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టించటం నీచమైన చర్యగా పేర్కొన్నారు. తమ సమస్యలపై నిరసన తెలిపే హక్కుల అంగన్‌వాడీలకు లేదా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపేందుకు ప్రజలను కూడ రానీయటం లేదన్నారు. రక్షణే లేనిచోట జగనన్న సురక్ష అంటూ కార్యక్రమాలు చేస్తునానరని, జగనన్న సురక్షలో ఆశాలు మృతిచెందితే కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. సుప్రీంకోర్టు మంజూరుచేసిన గ్రాట్యూటీకి కూడ ఈరాష్ట్రంలో దిక్కులేదన్నారు. యాప్‌లపేరుతో పనిభారం పెంచారని, అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తుందా? నియంత పాలన నడుస్తుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఒంగోలులో హనుమాయమ్మను వైకాపా నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తే, ఆ కుటుంబానికి ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. అంగన్‌వాడీలకు టిడిపి అండగా నిలుస్తుందన్నారు.

# రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు

## జగన్ పాలనకంటే బ్రిటీష్ పాలనే నయమని ప్రజల భావన

## రానున్న 3నెలలైనా ఉద్యోగులకు ఒకటినే జీతాలు వచ్చేనా?

## మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు వ్యాఖ్యలు



**అమరావతి, డిసెంబర్17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఉద్యోగులు, రైతులు,కార్మికులు ఏ వర్గం సంతోషంగా లేదని జగన్‌రెడ్డి పాలన కంటే బ్రిటీషువారి పాలనే నయమని ప్రజలు భావిస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో అశోక్‌బాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 13,42,00 మంది ఉద్యోగులున్నారని, ఇందులో 6లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు అని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగుల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. మిగిలిన వారి పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. జగన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఉద్యోగులకు 1వ తారీఖున జీతాలు వచ్చే పరిస్థితి లేదని, పిఆర్సీ ఎరియర్స్‌కు దిక్కులేదన్నారు. సిఎం తన స్వార్థప్రయోజనాల కోసం టీచర్లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని చూశారని, జగన్‌రెడ్డికి తన ఇంటిలోని తన తల్లి, చెల్లి కూడ ఓటు వేయరని అన్నారు. అంగన్‌వాడీలకు 2016,2018 లో తెలుగుదేశం ప్రభుత్వం రెండు పర్యాయాలు జీతాలు పెంచిందని, జగన్‌రెడ్డి ఎన్నికల మూడు నెలల్లోనైనా ఉద్యోగులకు 1వ తారీఖునే జీతాలు ఇవ్వగలరా? అని అశోక్‌బాబు ప్రశ్నించారు.

# రైతుల త్యాగం వృధా కాదు

## 3నెలల్లో తప్పులన్నీ సరిచేస్తా: చంద్రబాబు ట్వీట్



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను రాజధానిలేని రాష్ట్రంగా మార్చేందుకు భవిష్యత్ నగరమైన అమరావతిని వదిలిపెట్టి 4సంవత్సరాలు అయ్యిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. అసూయతో, నిండిన వ్యక్తి జగన్ తీసుకున్న విధ్వంసకర నిర్ణయాల వల్ల భూములు వదులుకున్న వేలాది మంది రైతులు ఇపుడు రోడ్లమీదకు వస్తున్నారు. 3నెలల్లో తప్పులన్నీ సరిచేస్తామని, రైతుల త్యాగం వృధా కాదని చంద్రబాబు పోస్ట్‌చేశారు. చంద్రబాబు పోస్ట్‌చేసిన ఈ ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# మత్స్యకారులకు అడుగడుగునా అన్యాయం



## వారికిచ్చే అరకొరసాయానికి సవాలక్ష కొర్రీలు

## అమ్మఒడి తీసుకుంటే మత్స్యకార భృతికి అనర్హత వేటు

## రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజం

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారులకు జగన్‌రెడ్డి అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని, వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 ఫిషింగ్ హార్బర్లు, 4 జెట్టీలు కడతామన్నారని, కానీ ఇప్పటివరకు ఒక్కటి కూడా ఎందుకు నిర్మించలేదని రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నిలదీశారు. వందలబోట్లు, వేలాది మంది మత్స్యకారులు ఉన్న జిల్లాలో మినీ హార్బర్ నిర్మాణం జరపటం లేదని ఆయన విమర్శించారు. కానీ రుషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకుంటున్నారని అనగాని దుయ్యబట్టారు.. జగన్‌రెడ్డి తన సలహాదారుల కోసం చేసే ఖర్చులో సగం కూడ మత్స్యకారుల కోసం ఖర్చుచేయటం లేదని అన్నారు.. రాష్ట్రంలోమత్స్యకారులు ఉన్నారని విషయం కూడ జగన్ మర్చిపోయారన్నారు. మత్స్యకార భరోసా (రూ10వేలు) నగదు తీసుకునేవారు వృద్ధాప్యం పింఛన్‌కు అర్హులు కారని చెప్పి వారి పింఛన్‌ను రద్దుచేస్తున్నారని విమర్శించారు. మత్స్యకారులకు ఇచ్చే అరకొర సాయానికి కూడ జగన్‌ప్రభుత్వం సవాలక్ష కొర్రీలు పెడుతోందన్నారు. అమ్మఒడి తీసుకుంటే మత్స్యకార భృతి ఇవ్వబోమని, ఇతర పథకాలు పొందితే అర్హులు కారని, చెబుతూ కడలిపుత్రుల కడుపు కొడుతోందన్నారు. ఒక కటుంబంలో నలుగురు చేపల వేటకు వెళితే, వారిలో ఒకరికే మత్స్యకార భృతి ఇవ్వటం అన్యాయమన్నారు. ఇదీకాక, మైదాన ప్రాంత మత్స్యకారుల పొట్టకొడుతున్న జీఓఆర్‌సి నెంబర్ 217ను ప్రభుత్వం తీసుకొచ్చి మత్స్యకారులను వృత్తినుంచి దూరం చేసే కుట్ర చేస్తోందని ఆరోపిం చారు. మినీహార్బర్ నిర్మాణం జగన్ హయాంలో కాగితాలకే పరిమితమైందని, ప్రాణాలకు తెగించి, సముద్రంపై చేపలవేట సాగించేవారికి జెట్టీ చేపల వేట ఆధారంగా జీవిస్తున్న మత్స్యకారులను సముద్రానికి దూరం చేస్తారా? అని అన్నారు. ఉవ్వెత్తున ఎగిసిపడే అలల్ని సునాయాసంగా ఎదుర్కొనే మత్స్యకారులు.. వైకాపా ప్రభుత్వ అకృత్యాలకు బలవుతున్నారని పేర్కొన్నారు. 'ఫిష్ ఆంధ్ర' అవుట్‌లెట్ షాపులు తెచ్చి మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతీశారన్నారు. మత్స్యకారులకు జగన్‌రెడ్డి చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అనగాని పేర్కొన్నారు.

# వైఎస్సార్సీ పాలనలో మైనార్టీలపై దాడులు

## నోరుమెదపని మైనార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు

## రాష్ట్ర టిడిపి మైనార్టీసెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ విమర్శ



చికిత్సపొందుతున్న నౌషాద్‌ను పరామర్శించిన మౌలానా ముసాక్ అహ్మద్, మొహమ్మద్ నసీర్ తదితరులు

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక రీచ్‌ను ఇప్పిస్తాననిచెప్పి బాపట్ల ఎంపి నందిగం సురేష్ అనుచరుడు సన్నీ రూ.25లక్షలు డబ్బు తీసుకుని మోసం చేశారని పేర్కొంటూ ఆత్మహత్యాయత్నంకు పాల్పడి చికిత్స పొందుతున్న నౌషాద్‌ను ఆదివారం టిడిపి నేతలు పరామర్శించారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెట్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మౌలానా ముస్తక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. వక్ఫ్ బోర్డు భూములను దోచుకుంటున్నారని ప్రశ్నించే మైనార్టీల గొంతు నొక్కే కార్యక్రమాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా వైకాపా మంత్రివర్గంలోని మైనార్టీ మంత్రులుగానీ, ఎమ్మెల్యేలుగానీ మాట్లాడకపోవటం సిగ్గుచేటని పేర్కొన్నారు. నౌషాద్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, నౌషాద్ ఆత్మహతాయత్నంకు పాల్పడి మూడు రోజులు అవుతున్నా ఇప్పటివరకు స్థానిక వైకాపా నాయకులుగానీ, అధికారులు గానీ, పోలీసులుగానీ ఎలాంటి దృష్టి సారించకపోవటం హేయమని అన్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక వైకాపా ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా స్పందించటం లేదని దుయ్యబట్టారు. నౌషాద్ కుటుంబానికి టిడిపి అండగా ఉండి వారికి ఆ డబ్బు తిరిగి వచ్చేదాకా టిడిపి మైనార్టీ సెల్ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు అబ్దుల్ గని, లాల్ వజీర్, హాఫీజ్, అబ్దుల్, జమీర్, సలీం, ఫరూక్, ఖాసీంవలి, ఉస్మాన్, ఖలీల్ తదితరులున్నారు.

# కృష్ణాజిల్లా తాళ్ళపాలెం బీచ్‌లో విషాదం: ట్రిబుల్‌ఐటి విద్యార్థి మృతి



తాళ్ళపాలెం బీచ్,ఇన్‌సెట్ మృతుడు అఖిల్

**విజయవాడ,డిసెంబర్17, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణం శివారు తాళ్ళపాలెం బీచ్లో ఆదివారం విషాద ఛాయలు అలుముకున్నాయి. సముద్రపు అలల్లో కొట్టుకుని పోయి నూజివీడు ట్రిపుల్ ఐటీ చదువుతున్న ఒక విద్యార్ది మృతి చెందాడు. అతనితో పాటు అలల్లో చిక్కుకున్న మరో నలుగురు విద్యార్దులను మెరైన్ పోలీసు సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు తీసుకుని వచ్చారు. శెలవు రోజు కావడంతో నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుతున్న ఐదుగురు విద్యార్దులు ఉదయాన్నే సరదాగా మచిలీ పట్టణం వెళ్ళారు. తాళ్ళపాలెం బీచ్ దగ్గర సముద్రంలో స్నానం చెయ్యటానికి వెళ్ళారు. సముద్రంలో నవ్వుతూ దిగిన విద్యార్దులను అలలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో వాటిలో చిక్కుకుపోయారు. ఈత కొట్టే అవకాశం లేకుండానే అలల తాకిడికి గురయ్యారు. వారు అలల్లో కొట్టుకుని పోతుండటంతో పోలీసు సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఇద్దరు విద్యార్దులను రక్షించారు. మరో ఇద్దరు విద్యార్దులు చాకచక్యంగా బయటపడ్డారు. వారికి మెరైన్ పోలీసులు సహకారం అందించారు. అయితే అయిదుగురిలో అఖిల్ అనే విద్యార్ది లోతుకు కొట్టుకుని పోయాడు. అతన్ని రక్షించేందుకు మెరైన్ పోలీసులు విఫలయత్నం చేసారు. తీవ్ర గాలింపు అనంతరం అఖిల్ మృతదేహాన్ని వారు గుర్తించి. వెలికి తీసుకుని వచ్చారు. ఈ ఘటన విషయం తెలుసుకుని అక్కడి చేరుకున్న అఖిల్ తల్లి,కుటుంబ సభ్యులు తీవ్రమైన శోకానికి గురయ్యారు.

# 9మంది సామాన్య బిసిలను రాజ్యసభకు పంపిన చరిత్ర టిడిపిది

## సీట్లు అమ్ముకున్న సంస్కృతి వైఎస్సార్సీదే, అబద్ధాలతో ఎంతోకాలం రాజకీయం చేయలేరు

## మంత్రి కారుమూరి విమర్శపై టిడిపి నేత కిమిడి కళావెంకట్రావు ప్రతిస్పందన



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రచరిత్రలో 9 మంది సామాన్య బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత టిడిపికే దక్కిందని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత కిమిడి కళ వెంకట్రావు పేర్కొన్నారు. తాజాగా ఆయన మంత్రి 'కారుమూరి' విమర్శపై స్పందించారు. టిడిపి ఒక్క బిసికి కూడా రాజ్యసభ సీటు ఇవ్వలేదని మంత్రి కారుమూరి మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. ఈమేరకు కళావెంకట్రావు ఆదివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. టిడిపి హయాంలో రుమాళ్ల రామ చంద్రయ్య, గుండు సుధారాణి, అల్లాడి రాజ్‌కుమార్, దేవేందర్‌గౌడ్, పొ,లక్ష్మన్న, జయప్రద, టి. రామచంద్రయ్య, కెంటూరి రామ్మోహనరావు, కళావెంకట్రావు, వంటి 9 మంది సామాన్య బిసిలకు రాజ్యసభ సీట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. అబద్ధాలతో ఎంతోకాలం రాజకీయాలు చేయలేరని, టిడిపి సామాన్య బీసీలను రాజ్యసభకు పంపితే, వైకాపా వందల కోట్లు తీసుకుని కార్పొరేట్లకు, పక్కరాష్ట్రాల వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. గుజరాత్, ఇతర రాష్ట్రాల వారికి రాజ్యసభ సీట్లు అమ్ముకుంది వైకాపా కాదా? అని ప్రశ్నించారు.. తండ్రిని హత్య చేశారని అప్పట్లో చెప్పి రిలయెన్స్ వారికే రాజ్యసభ సీటు అమ్ముకున్న చరిత్ర వైకాపా అధినేత జగన్‌ది అని అన్నారు.

# రాష్ట్రంలో నేటి నుంచి సింహాద్రి సహా పలు రైళ్ల రద్దు: మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రత పనుల కారణంగా సింహాద్రి ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు మరి కొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే మరికొన్ని రైళ్లను దారి మళ్లించినడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

**రద్దు చేసిన రైళ్లు:** మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 నుంచి డిసెంబర్ 31 వరకు అలాగే విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి జనవరి1 వరకు రద్దుచేశారు. విశాఖపట్నం-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను ఈ నెల 18, 19, 20, 22, 23, 25, 26, 27, 29, 30 తేదీల్లో ఇరువైపులా రద్దు చేశారు. గుంటూరు నుంచి విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 నుంచి 31 వరకు, విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** ఈ నెల 18, 25 తేదీల్లో ఎర్నాకులం ను ంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22643 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 22, 27,29 తేదీల్లో బెంగుళూరు నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్ 12509 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18, 20, 22, 23, 25, 27, 29, 30 తేదీల్లో ముంబై నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 11019 కొణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా మళ్లించారు. ఈ నెల 18 నుంచి 31 వరకు ధాన్ బాద్ నుంచి అల్లిప్పీకు బయల్దేరే నెంబర్ 13351 బొకారోస్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 21, 28 తేదీల్లో టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27 తేదీల్లో జసిధి నుంచి తాంబరంకు బయల్దేరే నెంబర్ 12376 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 25 తేదీల్లో హాతియ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 22837 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30 తేదీల్లో హాతియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19, 24, 26, 31 తేదీల్లో హాతియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 29 తేదీల్లో టాటానగర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12889 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నిడదవోలు, భీమవరం టౌన్,గుడివాడ, విజయవాడలో మీదుగా మళ్లించారు. ఆగ్నేయ రైల్వే, చక్రధర్ పూర్ డివిజన్ పరిధిలోని జరోలీ-జైనగర్‌ల మధ్య పూర్తి అయిన డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే ప్రీ-ఎన్ఐ, నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున, ఈ నెల 18, 25 తేదీల్లో టాటా నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20815 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24న విశాఖపట్నం నుంచి టాటా నగర్‌కు బయల్దేరే నెంబర్ 20816 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను కటక్, డెన్కనాల్, అంగూల్, సాంభల్‌పూర్ సిటీ, జర్సుగూడల మీదుగా మళ్లించామన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ధనుర్మాస సేవలు

## పురవీధుల్లో గౌరమ్మ దర్శనం



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఆదివారం ధనుర్మాసం సందర్భంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగుమాడా వీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. అలంకార మండపంలో అమ్మవారిని అలంకార గురుకుల్స్ రాజేష్, సూరిలు ముస్తాబు చేయగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ ఇఒ కె.యస్ రామారావులు హారతులిచ్చి ఉత్సవానికి సమాయత్తం చేసారు.ఆలయ ఆవరణలో వారిద్దరు అమ్మవారి అంబారిని మోసారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

**ముక్కంటీశుని దర్శన వేళలివే :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఒ కె.యస్ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రథమ కాలభికేం, (సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం, (సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30గంటలకు ఉచ్చికాల అభికేం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలని వివరించారు.

# తిరుమల సమాచారం



## తిరుప్పావై ప్రవచనంతో గోవిందుని మేల్కొలుపు

### ధనుర్మాసంలో తిరుప్పావై పారాయణం ఆరంభం

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు, ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున నిర్వహించే సుప్రభాతసేవ స్థానంలో గోదాదేవి తిరుప్పావై ప్రవచనాలు పారాయణం మొదలైంది. ధనుర్మాసంలో నెలరోజులపాటు తిరుప్పావై పారాయణంతో వెంకన్నను ఆలయ అర్చకులు మేల్కొలుపుతారు. ఆదివారం తెల్లవారుజామున 12.34గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమయ్యాయి. 12మంది ఆళ్వారులలో ఆండాళ్(గోదాదేవి)రచించిన 30పాశురాలను కలిపి ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావైగా పారాయణం చేస్తారు. రోజుకు ఒకటి లెక్కన అర్చకులు 30రోజులు నివేదిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలోని సన్నిధిలో భోగశ్రీనివాస మూర్తికి బదులు శ్రీకృష్ణస్వామికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

**పెద్దజీయర్‌మఠం,ఆస్థానమండపంలో పారాయణం:** ధనుర్మాసం సందర్భంగా తిరుమలలో ప్రతిరోజూ ఉదయం ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయర్‌మఠంలో, ఆస్థానమండపంలో తిరుప్పావై పారాయణాలు చేస్తారు. ఉదయం 7గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పారాయణం ప్రారంభమైంది. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని గోదాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల ఆలయ పరిచారక కెఇ లక్ష్మీనరసింహన్ తిరుప్పావై ప్రవచనం చేశారు. తొలిరోజు రెండు పాశురాలను పారాయణం చేశారు. జనవరి 14వతేదీ వరకు తిరుప్పావై పాశురాలు పారాయణంచేస్తారు. తిరుమల ఆస్థానమండపంలో హైదరాబాద్‌కు చెం దిన వేదాంత విద్వాంసుడు డాక్టర్ గోవర్ధనం స్వామినాధాచార్యులు ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు తిరుప్పావై పారాయణం చేశారు.

## నేడు తిరుమలకు రాష్ట్రగవర్నర్ జస్టిస్ నజీర్

### రేపు ఉదయం గోవిందుని దర్శనం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తిరుపతికి విచ్చే స్తున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకుని రాత్రికి ఇక్కడే బసచేస్తారు. మంగళవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకోనున్నారు. అనంతరం తిరుపతికి చేరుకుని రైల్లో విజయవాడకు తిరుగుప్రయాణమవుతారు. రెండురోజుల గవర్నర్ పర్యటన విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు భగవద్గీత కంఠస్థం పోటీలు



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకుని తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం భగవద్గీత కంఠస్థం పోటీలు జరిగాయి. 700శ్లోకాలు కంఠస్థం వచ్చిన తిరుపతి జిల్లాకు చెందినవారిలో 18 సంవత్సరాల పైబడిన కేటగిరిలో 10 మంది, 18 సంవత్సరాల లోపుకేటగిరి లో 10మంది, 6,7తరగతుల విద్యార్థులు 89 మంది, 8,9 చదువుతున్న విద్యార్థులు 47మంది పాల్గొ న్నారు. పోటీల నిర్వహణలో 12మంది న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి సోమయాజులు పర్యవేక్షణలో నిర్వహించగా, విజేతలకు 23వతేదీ గీతాజయంతిన బహుమతి ప్రదానం చేయనున్నారు.

## 23న భగవద్గీత,విష్ణుసహస్రనామ అఖండపారాయణం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం వైకుంఠ ఏకాదశి పర్వదినం,గీతాజయంతి పురస్కరించుకుని 23వతేదీ శనివారం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సంపూర్ణ భగవద్గీత అఖండ పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 12గంటల నుండి భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో 700 శ్లోకాలు నిరంతరాయంగా పారాయణం చేస్తారు. సాయంత్రం 6గంటల నుండి విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. అఖండపారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఉన్నత వేద అధ్యాయన సంస్థ వేదపారాయణదారులు, పండితులు పాల్గొంటారు.

## జీతాల కోసం రగడ!

### అఖిలాండం వద్ద బైఠాయించిన కాంట్రాక్టు కార్మికులు, గుత్తేదారు తీరుపై నిరసన



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలను స్వచ్ఛ-పరిశుభ్ర తిరుమలగా ఉంచడంలో అలుపెరగకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు జీతాల కోసం రగడ చేశారు. ఏకంగా ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఒక్కసారిగా యాభైమందిపైగా కాంట్రాక్టు పారిశుధ్యకార్మికులు ఆందోళన చేయడంతో టిటిడి విజిలెన్స్,ఆరోగ్యవిభాగం అధికారులు పరుగులు తీసి అక్కడకు చేరుకున్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచడంలో కాంట్రాక్టు పారిశుధ్యకార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో సులభ్ ఏజెన్సీ ద్వారా ఈ కార్మికులు కాంట్రాక్టు విధానంలో పనిచేసేవారు. ఆ సంస్థ కాంట్రాక్టును టిటిడి రద్దుచేయడంతో కాంట్రాక్టును ముగ్గురు గుత్తేదారులకు తిరుమల తిరుపతి దేవస్థానం అప్పగించింది. ఈ ఏజెన్సీల్లో ఒకటైన గురూజీ కాంట్రాక్టు ఏజెన్సీ క్రింద పనిచేస్తున్న కార్మికులు తిరుమలకొండపై అనేక ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం,చెత్తను తొలగించడం వంటి పనులు చేస్తున్నారు. ఈ ఏజెన్సీ క్రింద పనిచేస్తున్న వందలాదిమంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు గత నాలుగునెలలుగా వేతనాలు ఇవ్వకుండా సంబంధిత గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో కుటుంబం పోషించుకోలేకుండా అప్పులు చేసి కష్టాలు పడుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జీతాలు ఇప్పించాలని ఆదివారం ఉదయం రగడ చేశారు. ఈ సంఘటనతో అక్కడే ఉన్న భక్తులు కూడా ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న టిటిడి ఆరోగ్యవిభాగం అధికారిణి డాక్టర్ శ్రీదేవి, టిటిడి విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఒ సాయిగిరిధర్ అక్కడకు చేరుకుని కాంట్రాక్టు కార్మికులతో చర్చలు జరిపారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి జీతాలు చెల్లించేలా చూస్తామని, విధులకు హాజరుకావాలని సూచించారు. ఆరోగ్యఅధికారిణి హామీతో కాంట్రాక్టు కార్మికులు విధుల్లోకి వెళ్ళారు.

# 21న టిడిపి జాతీయ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఈనెల21న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్టు టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు ఆదివారం తెలిపారు. అదేరోజు ఉదయం గుణదల మేరీమాత చర్చిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రార్థనల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ జాతీయ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, పాస్టర్లు, బిషప్‌లు, క్రైస్తవ సోదరులు పాల్గొంటారని వెల్లడించారు.



ఆదివారం వారణాసిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# అన్ని సీట్లలో వైఎస్సార్సీ గెలుపు

≫ ఇలో సీఎం జగన్ చూపించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సిఎం జగన్ ఎంతో చొరవతో ఉర్దూను రాష్ట్రంలో రెండవ అధికార భాషగా చేసామన్నారు.హజ్‌యాత్రీకులకు విజయవాడ నుంచి విమాన సౌకర్యం కల్పించామన్నారు. మైనార్టీ,మేజార్టీ వర్గాల సమన్వయంతో ఉంచడం వైఎస్ రాజశేఖరరెడ్డి,జగన్ లక్ష్యం అన్నారు.56 నెలల కింద రాష్ట్రంలో ప్రభుత్వ విధానంలో ఎన న్నడులేని రీతిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళలకు,అగ్రవర్గ పేదలను నా అంటూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారు.ప్రతి అక్కచెల్లెమ్మ 2.40లక్షల కోట్లు డిబిటీ ద్వారా అందించామన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నందిగామలో కన్పిస్తున్న అభివృద్ధి చూస్తే స్దానిక ఎంఎల్ఏ డాక్టర్ జగన్ పనితీరు అర్దమవుతుందన్నారు.మూడు దశాబ్దాల్లో ఇంతటి అభివృద్ధి ఎప్పుడు జరుగలేదన్నారు. మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీకి ఓటెసిన ప్రజల వల్లే సామాజిక సాధికారత సాధ్యమైందన్నారు.సామాజిక న్యాయం అంటే ఎంటో తెలిసిందన్నారు.అవినీతి రహితంగా,పారదర్శకంగా,సమర్ధంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్ అందరికి ఆదర్శనీయులన్నారు. మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు,విద్యావ్యవస్దలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు.సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్ధిక స్వావలంబన దిశలో నడిపిస్తున్నారన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. జగనన్న పాలనలో ఈ వర్గాల వారికి అన్నింటా మంచి జరిగిందన్నారు. రాష్ట్రంలో 12శాతం ఉన్న పేదరికం దాదాపు సగం 6శాతానికి ఈ నాలుగున్నర ఏళ్లలో తగ్గిందంటే అది సీఎం జగనన్న పాలన గొప్పతనమన్నారు. ఈ దేశంలో రాజ్యాధికారంలో అవకాశాలు కల్పించాలనే ఉద్యమాలు అట్టడుగు వర్గాలు చేసాయన్నారు.సీఎం జగన్ మాత్రం స్వచ్ఛందంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,మహిళలకు అధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించారన్నారు. రాష్ట్రంలో 32 లక్షలమంది పేదలకు ఇళ్ల స్దలాలను ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దన్నారు. చంద్రబాబు తాను అధికారంలో ఉండగా పేదల కోసం ఒక్క సెంటు స్థలమైనా ఇచ్చాడా ? అని ప్రశ్నించారు. ప్రజలు న్యాయం చేసే నాయకుడు జగన్ అన్నారు.ఏ రాష్ట్ర చరిత్రలో లేని విదంగా రూ.2.30లక్షల కోట్లు పేదలకు నేరుగా అందించారన్నారు. 3600కుపైగా ప్రొసీజర్లుతో ఆరోగ్యశ్రీని అమలు చేస్తూ,రూ.వేల కోట్లును వ్యయం చేస్తూ పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు.ఈ పథకం కింద సీఎం జగన్ రూ.25లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారన్నారు..ఇప్పుడు ఎంత ప్రమాదకరమైన జబ్బు వచ్చినా జగనన్న నయం చేయిస్తాడన్న నమ్మకం ప్రజల్లో వచ్చిందన్నారు. వృద్దులకు వచ్చే జనవరి నుంచి రూ.3వేల పెన్షన్‌ను జగన్ అందిస్తున్నారు. నాడు,నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు.జనం మంచి కోసం జగన్ వైపు నిలిచివున్నారన్నారు.చంద్రబాబు ఎన్నడు పేదల గురించి ఆలోచించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,ఎంపీలు నందిగం సురేష్,ఎంఎల్ఎలు కైలే అనిల్‌కుమార్,కొలుసు పార్దసారధి,వెల్లంపల్లి శ్రీనివాస్,జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక,ఎంఎల్‌సీ మ(రిరాజశేఖర్.ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువతకు చేయూత

≫ నిబంధనల నుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో,అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎంఎస్ఎంఈలను ఆదుకోకుంటే నిరుద్యోగం పెరుగుతుందన్నారు.అందుకే మనం వాటికి అండగా నిలవాలన్నారు.ఎంఎస్ఎఈలకు రూ.1,110కోట్లు రీస్టార్ట్ ప్యాకేజీ ఇచ్చామన్నారు.రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించాయమన్నారు.. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.పరిశ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీ పాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు.

# అప్పులకుప్పలా తెలంగాణ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు రేవంతరెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. రాష్ట్రం ఏర్పడిన 2014 నుండి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం వరకూ ఆ సమయంలో ప్రధానంగా తెచ్చిన అప్పులు, వాటి వినియోగం అయిన తీరు తెన్నులు, రాష్ట్ర ఆదాయం, వ్యయానికి సంబంధించి లెక్కలపైనే దృష్టిసారించింది. ఈ నెల 20 నుండి తిరిగి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కసరత్తు చేస్తున్నారు. ఆర్థిక శాఖ అధికారవర్గా సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అప్పు ప్రస్తుతం రూ.5 లక్షల కోట్ల మార్క్ దాటింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ.75,577 కోట్లగా ఉంది. 2022 మార్చి నాటికి రాష్ట్ర రుణ భారం రూ.4.56 లక్షల కోట్లుకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నాటికి అది రూ.5 లక్షల కోట్ల మార్కును దాటింది. గత ఏడాది మార్చి నాటికి ప్రభుత్వం తీసుకున్న బడ్జెట్ అప్పులు 3,21,611 కోట్ల వరకూ ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ఇచ్చిన గ్యారంటీల అప్పు మరో రూ.1,35,283 కోట్లు. వెరసి రూ.4,56,894 కోట్లకు పెరిగింది. ఇక 2022-23 ఆర్థిక సంవ్సరంలో ప్రభుత్వం మరో రూ.32,119 కోట్ల అప్పు తెచ్చింది. ఆ ఏడాది కార్పొరేషన్ల కోసం ఎటువంటి గ్యారంటీలూ ఇవ్వ లేదు. కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల నేపథ్యంలో రాష్ట్ర సర్కార్ బడ్జెట్ అప్పులకే పరిమితం అయింది. దీంతో ఈ ఏడాది మార్చి నాటికి అప్పు రూ.4,79,013 కోట్లకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.38,234 కోట్ల అప్పుచేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో రూ.2,000 కోట్లు, మేలో రూ.4,000 కోట్లు, జూన్‌లో రూ.6,000 కోట్లు, జూలైలో రూ.5.000 కోట్లు, అగస్టులో రూ.5,000 కోట్లు, సెప్టెంబరు మొదటి వారంలో రూ.2,500 కోట్లు కలిపి అప్పటి వరకూ రూ.24,500 కోట్లు అప్పు తెచ్చింది. దీంతో 2014 నుండి గత ప్రభుత్వం చేసిన అప్పు రూ.5,03,513 కోట్లుకు భారీగా పెరిగింది. ఈ అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు చెల్లిస్తోంది. ప్రతీ నెలా ఈ లెక్కన అసలు కింద సుమారు 213 కోట్ల రూపాయలు, వడ్డీ కింద దాదాపు 1,750 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. కాగా రాష్ట్ర ఆదాయం బాగానే ఉన్నప్పటికీ ఇందులో ఎక్కువ మొత్తం అప్పులు, కిస్తీలు, వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, రెగ్యులర్‌గా ప్రతీ నెలా ఇవ్వాల్సిన ఆసరా పెన్షన్‌లకే సరిపోతోంది. రాష్ట్రానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. ఇక అప్పులు కూడా ఇప్పటి వరకూ గత ప్రభుత్వం సగటున రూ.3వేలకోట్ల నుండి రూ.4 వేల కోట్ల తీసుకొచ్చింది. మొత్తంగా నెల ఆదాయం దాదాపు రూ.15 వేల కోట్లు అయితే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు, అప్పుల కిస్తీలకు రూ.4 వేలకోట్లు, వాటి వడ్డీలకు రూ.1,800 కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో ఆదాయ, వ్యయాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఏర్పడుతోంది. ఒక్క అక్టోబరు నెల ఆదాయ, వ్యయాలను పరిశీలిస్తే మద్యం అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు, జీఎస్టీ, వాహనాలు తదితర రాష్ట్ర స్వంత పన్నుల ద్వారా రూ.10,691.20 కోట్లతో పాటు, గ్రాంట్లు, రుణాల రికవరీ, భూముల అమ్మకం ద్వారా వచ్చిన పన్నేతర ఆదాయం కలిపితే నెలకు రూ.12,570.71 కోట్లు వచ్చాయి. ఇదే సమయంలో వ్యయాన్ని పరిగణలోకి తీసుకుంటే దాదాపు రూ.14,613.29 కోట్లగా ఉంది. ఈ లెక్కన నెలకు సుమారు రూ.2 వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. నెలలో 15 రోజుల పాటు వస్తున్న రెవెన్యూను వేతనాలకు సర్దుబాటు చేస్తున్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:17/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 254688
2nd Prize Rs.7000/- 92005
3rd Prize Rs.3500/-
06087 14577 21006 28135 41840
57597 72843 78093 78619 90902
4th Prize Rs.200/-
1732 2277 2597 2686 4061 4764 5565
6538 6651 8296
5th Prize Rs.100/-
0308 1076 1679 2249 5279 7306 7368
7749 7762 9747
6th Prize Rs.50/-
0089 1785 3195 4800 5816 7541 9047
0234 1827 3278 4812 5909 7643 9154
0402 1859 3294 4814 5927 7957 9336
0612 1933 3463 4964 5928 7987 9399
0838 1953 3571 4988 5977 8086 9685
0864 2394 3626 5212 6068 8174 9715
0980 2397 3640 5224 6133 8175 9889
0981 2593 3759 5232 6447 8216 9897
0990 2598 3806 5423 6631 8239 9900
1033 2692 3871 5445 6681 8332 9938
1180 2810 4139 5469 6816 8384
1209 3012 4140 5585 7055 8482
1241 3077 4337 5611 7302 8528
1417 3140 4512 5649 7394 8559
1630 3190 4611 5672 7473 8783

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 395229
2nd Prize Rs.7000/- 29508
3rd Prize Rs.3500/-
02624 10897 24762 67564 69480
71836 72283 75240 84106 93866
4th Prize Rs.200/-
0930 2242 3354 5332 6930 7231 7615
7818 8658 8757
5th Prize Rs.100/-
1187 2416 3426 3626 4141 6910 6996
7959 9270 9542
6th Prize Rs.50/-
0063 2398 3409 4947 6267 7517 8948
0303 2452 3623 5020 6578 7656 9048
0346 2559 3696 5057 6583 7707 9274
0502 2587 3900 5065 6667 7805 9486
0648 2683 3960 5158 6723 7874 9523
0841 2684 4014 5353 6939 8149 9529
0981 2873 4018 5489 7039 8223 9662
0999 2946 4045 5654 7067 8271 9745
1040 3071 4269 5684 7077 8367 9893
1157 3100 4444 5836 7178 8440 9963
1313 3115 4623 5855 7364 8534
1792 3143 4634 5868 7372 8580
1795 3207 4760 5922 7375 8762
1834 3264 4816 6048 7436 8763
2311 3352 4849 6260 7505 8935

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:17/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 858430
2nd Prize Rs.7000/- 56876
3rd Prize Rs.3500/-
00448 29921 38282 48546 67389
78722 83995 86223 93817 97386
4th Prize Rs.200/-
3980 4594 5826 5925 6028 7517 7998
8636 9576 9761
5th Prize Rs.100/-
0613 0985 2081 2181 2589 3097 5691
6045 8385 9701
6th Prize Rs.50/-
0021 1081 2641 3748 5520 7162 9126
0069 1131 2700 4106 5650 7501 9154
0094 1132 2719 4172 5719 7618 9283
0311 1197 2730 4286 5795 7650 9322
0376 1215 2744 4480 5805 7652 9453
0464 1484 3009 4500 5854 7689 9523
0491 1651 3025 4845 5869 8006 9553
0621 2170 3052 4980 6061 8155 9658
0642 2207 3198 5032 6203 8306 9763
0649 2280 3252 5112 6252 8524 9956
0655 2309 3321 5151 6270 8605
0661 2380 3338 5287 6529 8669
0837 2429 3403 5311 6986 8812
0966 2474 3418 5375 7100 8880
1049 2519 3655 5459 7148 9095

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 155305
2nd Prize Rs.7000/- 87304
3rd Prize Rs.3500/-
03494 05202 23262 38204 43176
47945 59805 66835 88456 97268
4th Prize Rs.200/-
0495 0673 1134 3047 3978 4312 4801
7212 8719 9599
5th Prize Rs.100/-
0211 1173 3443 3574 6486 6505 7544
9222 9316 9774
6th Prize Rs.50/-
0027 1551 2856 4247 5858 7054 8711
0056 1652 2922 4300 5886 7091 8878
0169 1686 2948 4389 6238 7119 8925
0185 1722 3065 4783 6468 7151 9041
0307 1797 3073 4896 6527 7162 9092
0351 2066 3115 4997 6609 7245 9179
0556 2190 3260 5009 6669 7809 9188
0608 2323 3324 5124 6716 7886 9214
0836 2327 3391 5142 6735 7903 9717
0906 2352 3495 5518 6775 7958 9982
1048 2547 3534 5562 6780 7997
1196 2577 3925 5619 6784 8104
1364 2663 4065 5687 6818 8173
1507 2734 4072 5717 6998 8273
1510 2813 4107 5764 7027 8313

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:17/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 517128
2nd Prize Rs.7000/- 03303
3rd Prize Rs.3500/-
09373 20745 30891 48125 56954
66660 66780 70920 89272 95331
4th Prize Rs.200/-
1193 2035 3290 3844 4998 6528 7781
8064 8928 9393
5th Prize Rs.100/-
0772 2202 2727 2739 4051 4805 5118
5687 7513 9720
6th Prize Rs.50/-
0024 1297 2813 4175 5291 6679 8323
0034 1307 2883 4241 5317 6742 8456
0075 1351 2898 4307 5321 6936 8560
0200 1416 2946 4371 5446 7106 8724
0278 1774 3024 4374 5538 7363 8748
0543 1895 3084 4491 5698 7532 8940
0597 2083 3088 4795 5772 7693 9273
0688 2227 3103 4887 5932 7748 9477
0699 2294 3262 5026 6026 7755 9482
0910 2488 3339 5111 6073 7875 9880
0932 2491 3354 5183 6216 7910
0952 2518 3688 5191 6225 8012
1016 2639 3893 5213 6490 8043
1026 2700 3927 5227 6587 8047
1121 2767 4047 5283 6648 8172

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 982830
2nd Prize Rs.7000/- 50073
3rd Prize Rs.3500/-
00377 01770 09845 14299 19455
55176 55462 62752 79029 86569
4th Prize Rs.200/-
0769 1173 1460 1499 1541 1558 1939
5338 5955 6886
5th Prize Rs.100/-
0129 1932 2006 2403 2967 5637 6614
7180 8722 9929
6th Prize Rs.50/-
0109 1555 2733 4632 5577 6935 8537
0252 1572 3137 4738 5593 6945 8974
0721 2003 3241 4770 5598 7170 9286
0728 2020 3379 4782 5658 7219 9359
0841 2024 3414 4882 5702 7288 9425
0988 2151 3512 5000 5874 7505 9443
1064 2210 3657 5011 5950 7544 9621
1196 2237 3694 5041 6180 7683 9675
1270 2315 4003 5095 6411 7791 9850
1274 2397 4122 5173 6472 7884 9978
1346 2554 4328 5369 6571 8133
1374 2645 4454 5386 6632 8145
1489 2675 4479 5400 6647 8265
1492 2697 4526 5414 6694 8316
1551 2718 4603 5420 6887 8357

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:17/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 441245
2nd Prize Rs.7000/- 57756
3rd Prize Rs.3500/-
10562 10729 12922 40334 57073
62743 63893 65163 79380 94044
4th Prize Rs.200/-
0001 1613 2273 6059 6484 6571 7614
7919 8079 8878
5th Prize Rs.100/-
0415 2195 4505 5981 6680 6745 7648
9227 9647 9792
6th Prize Rs.50/-
0107 1375 3000 4792 5959 7611 9150
0214 1506 3174 4836 6007 7728 9161
0251 1563 3361 4919 6091 7799 9442
0253 1594 3377 5096 6284 7982 9453
0303 1731 3423 5120 6304 8099 9479
0422 1843 3545 5214 6322 8329 9783
0423 1966 3723 5258 6495 8356 9784
0615 1983 3977 5276 6808 8439 9821
0876 2253 3984 5327 6969 8487 9837
0886 2323 4021 5410 6986 8492 9901
1025 2384 4046 5573 7116 8638
1042 2490 4370 5743 7301 8828
1055 2764 4562 5834 7384 8900
1334 2792 4675 5842 7574 8934
1371 2996 4678 5923 7598 8999

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 625841
2nd Prize Rs.7000/- 12701
3rd Prize Rs.3500/-
12082 26035 27085 30078 42457
44130 62229 67515 69425 71032
4th Prize Rs.200/-
0040 3795 4514 5697 7283 8012 8460
8594 9089 9311
5th Prize Rs.100/-
0057 0204 0345 0637 3292 3575 5808
6737 7464 9023
6th Prize Rs.50/-
0148 1298 2523 4146 5577 7098 8332
0151 1325 2853 4235 5658 7153 9236
0178 1335 2933 4247 5667 7168 9314
0231 1450 2956 4321 5904 7322 9332
0270 1455 3099 4483 6088 7508 9529
0451 1482 3366 4486 6172 7629 9637
0576 1513 3395 4625 6264 7655 9702
0680 1763 3539 4628 6545 7682 9714
0685 1782 3566 4661 6558 7722 9750
0772 1844 3828 4774 6582 7803 9785
0797 1912 3855 4830 6809 7848
0813 1937 4030 4868 6906 7857
0901 2046 4050 5218 6919 8022
1038 2391 4078 5293 6970 8271
1296 2505 4084 5463 7080 8280

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:17/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 454900
2nd Prize Rs.7000/- 37904
3rd Prize Rs.3500/-
02279 09242 15377 25479 37034
59119 74951 80427 86535 95230
4th Prize Rs.200/-
0062 3731 4587 7029 8995 9001 9347
9372 9510 9963
5th Prize Rs.100/-
0241 0829 0966 1117 3010 3175 5800
7126 7421 7552
6th Prize Rs.50/-
0067 1424 2827 4221 6194 7844 9180
0106 1446 2924 4594 6242 7847 9250
0188 1515 3047 4644 6256 7941 9348
0424 1729 3132 5083 6401 7955 9413
0621 1771 3244 5174 6764 8104 9414
0711 1876 3255 5371 6766 8150 9458
0847 1881 3300 5459 6833 8319 9535
0955 1973 3398 5549 6924 8378 9765
1030 2228 3405 5561 6933 8389 9797
1080 2392 3440 5633 7256 8433 9930
1160 2442 3523 5929 7367 8454
1186 2518 3750 5981 7388 8627
1216 2708 4044 6052 7584 8784
1259 2741 4110 6104 7635 8922
1421 2753 4214 6124 7749 9171

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 664101
2nd Prize Rs.7000/- 46421
3rd Prize Rs.3500/-
08183 11164 30355 46022 63502
76887 79330 88041 97905 99203
4th Prize Rs.200/-
0688 0951 1575 2114 4089 4843 7785
8524 8676 9332
5th Prize Rs.100/-
1243 2378 2636 3192 4143 4403 8429
8705 8853 9174
6th Prize Rs.50/-
0408 2120 3538 5131 7048 8045 9392
0578 2177 3660 5158 7365 8073 9406
0780 2454 3762 5175 7409 8080 9507
0884 2459 3809 5378 7439 8184 9533
0943 2593 3892 5495 7463 8197 9598
1179 2647 4049 5636 7482 8347 9663
1273 2791 4210 5753 7520 8464 9801
1309 2811 4364 6020 7612 8722 9867
1470 2871 4432 6039 7635 8753 9936
1644 2917 4476 6073 7685 8800 9957
1676 3058 4525 6169 7688 8848
1720 3107 4565 6272 7697 8874
1886 3179 4855 6521 7724 8896
1905 3225 4965 6585 7744 9069
2100 3415 5093 6759 7766 9255

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:17/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 948967
2nd Prize Rs.7000/- 61739
3rd Prize Rs.3500/-
15317 15925 26699 59696 61524
72479 72882 83580 94308 94889
4th Prize Rs.200/-
3784 4036 5454 6675 6687 8297 8534
9311 9507 9909
5th Prize Rs.100/-
1305 1442 2792 6603 6607 7173 7358
7926 9417 9547
6th Prize Rs.50/-
0048 1506 3649 4863 6129 7492 9040
0122 1936 3787 4970 6375 7542 9110
0158 1941 3815 4982 6471 7590 9175
0241 1974 3836 4988 6480 7597 9364
0383 2220 3959 5088 6499 7623 9406
0402 2498 3966 5390 6690 7709 9595
0490 2538 4039 5401 6886 7774 9619
0613 2739 4156 5405 6921 7847 9728
0721 2802 4214 5414 6932 8021 9796
0756 2905 4490 5475 6940 8094 9823
0828 2934 4536 5650 6974 8170
0855 3126 4603 5755 7157 8305
1115 3200 4637 5960 7176 8375
1224 3371 4706 6021 7285 8487
1237 3444 4738 6088 7368 8521

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 836602
2nd Prize Rs.7000/- 93516
3rd Prize Rs.3500/-
14211 25340 36745 47307 47544
58423 69618 69890 71768 82477
4th Prize Rs.200/-
0167 0433 2606 2814 6075 6665 6749
7304 8300 8412
5th Prize Rs.100/-
1216 4035 4486 4757 5587 7682 8843
9108 9305 9727
6th Prize Rs.50/-
0025 1442 3416 5492 6786 7989 9099
0170 1550 3498 5519 6838 7995 9113
0209 1564 3596 5573 6846 8027 9228
0268 1636 3601 5739 6849 8049 9266
0361 1835 3680 5964 7018 8102 9432
0557 1872 3719 5977 7101 8354 9503
0660 1973 3729 6080 7264 8362 9633
0834 2206 3818 6108 7286 8521 9635
0865 2391 4652 6166 7308 8548 9780
1038 2400 4674 6167 7352 8551 9966
1080 2555 5031 6240 7438 8808
1135 2897 5119 6337 7499 8820
1272 3000 5153 6346 7687 9052
1311 3207 5206 6587 7883 9075
1397 3264 5314 6734 7913 9092

# అదో టెంట్ హౌస్

≫ కాకపోయినా తనకు అత్యంత ప్రాధాన్యతను జగన్ ఇస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు సీటు ఇచ్చినా,ఇవ్వకున్నా స్పందించేది లేదన్నారు.తాను పార్టీలో ఉంటానన్నారు. పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో 11 నియోజకవర్గాలో అభ్యర్దులను మార్పు చేయడం సిఎం జగన్ ఆయా అసెంబ్లీ స్థానాల్లోని పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి తీసుకున్నారన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో వాగ్దానాలు చేసి,తరువాత మర్చిపోలేదన్నారు.గత నాలుగున్నర ఏళ్లలో వాటిలో 95శాతానికిపైగా నేరవేర్చారన్నారు.

# సిపిఎం రూటు ఎటు?

≫పాటు అనంతపురం అర్బన్, కర్నూలు సిటీ, విశాఖపట్నం పశ్చిమ, వియవాడ సెంట్రల్, మంగళగిరి, ఉండి, రంపచోడవరం తదితర శాసనభ స్థానాల్లో సిపిఎం వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని యోచిస్తోంది. భాగంగా కార్యకర్తలను, నాయకులను సమాయత్తం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు దగ్గర అయ్యేందుకు సిపిఎం ముందుకెళ్తోంది. అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్ స్థానం నుంచి సిపిఎం తరపున రాంభూపాల్ 2014 ఒంటరిగా పోటీ చేసి 5360 ఓట్లు తెచ్చుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అదే స్థానంలో సిపిఐ, సిపిఎం అభ్యర్థులు వేరువేరుగా పోటీ చేయగా సిపిఐకి 2400 ఓట్లు రాగా, సిపిఎంకు 3900 ఓట్లు వచ్చినట్లు తెలియవచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కామ్రేడ్లు ఒంటరిగా పోటీ చేస్తే అనంతపురం, గుంతకల్లు, ఉరవకొండ, కదిరి, కళ్యాణ్ దుర్గం స్థలాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో కామ్రేడ్‌లతో కలిసి వెళ్తారా లేక బిజెపితో కలిసి వెళ్తారా అన్నది సస్పెన్షన్‌గా ఉంది. నా రూటే సపరేటు అన్న రీతిలో ఇతర పార్టీలతో గుర్తు పెట్టుకోకుండా ఒంటరి పోరుకు వైసీపీ సిద్ధమవుతోంది. ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో బిజెపి, టిడిపి, జనసేన ఎలా వ్యవహరిస్తాయి..? కామ్రేడ్‌లో ఎలా స్పందిస్తారని చర్చనీయాంశంగా మారింది.

# కాపులకు అండగా ఉంటాం

≫ ఈ విషయంపై యువనేత నారా లోకేష్ స్పందిస్తూ ,జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మహిళలకు అనేక హామీలు ఇచ్చి మోసగించారని దుయ్యబట్టారు. మహిళలు దాచుకున్న 2500 కోట్ల అభయహస్తం డబ్బును గజదొంగ జగన్ దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశ్యంతో డ్వాక్రా సంఘాలను చంద్రబాబు బలోపేతం చేశారన్నారు. టిడిపి అధికారంలో రాగానే డ్వాక్రా సంఘాలకు గత వైభవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. ఆ తర్వాత పరవాడ ఐటీసీ పెంట్రోల్ బంకు వద్ద కాపు సామాజిక వర్గాల ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. టిడిపి పాలనలో పరవాడ కాలనీలో కాపు సామాజిక వర్గం భవనానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా, ఇప్పటివరకు భవన నిర్మాణానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కాపు ప్రతినిధులు లోకేష్‌తో చెప్పారు. సిఎం జగన్ కాపుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేశారని, మూడువేల కోట్ల బడ్జెట్ ఇస్తామని మోసం చేశారని లోకేష్ అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరవాడతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు సంక్షేమ భవనాలను పూర్తిచేశామని హామీ ఇచ్చారు. కాపు రిజర్వేషన్ల విషయంలో గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామన్నారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. పెందుర్తి నియోజకవర్గానికి చెందిన గొర్లవానిపాలెం, బోనంగి, లెమర్తి, తాడి, తానం గ్రామాల నిరుద్యోగ యువత లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఫార్మాసిటీలో మా ప్రాంతానికి చెందిన నిర్వాసితులకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించడం లేదని నిరుద్యోగులు ఇవ్వడం లేదని వాపోయారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రభుత్వం కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ కారణంగా భూగర్భజలాలు కలుషితం కాకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు.

పంచ గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు తెలుసునని నారా లోకేష్ అన్నారు. ఈ సమస్యపై పూర్తిగా అవగాహన ఉందన్నారు. పరవాడ సంతబయలు వద్ద పంచగ్రామాల ప్రజలతో ఆయన ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వేల ఎకరాలు, 18వేల ఇళ్లకు సంబంధించి సమస్యని అన్నారు. సుమారు లక్షమంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, వారి పిల్లలు వివాహాలు, చదువులు, వైద్యం , ఇతర అవసరాలకు కోసం ఆస్తులు అమ్ముకునే హక్కు లేకుండా పోయిందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం భూములు రెగ్యులరైజ్ చేయడం కోసం చంద్రబాబు 578 జీఓను తీసుకువచ్చారన్నారు. జగన్ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానన్నారు. బిల్డప్ బాబాయ్ ఆదీప్ రాజ్ ఎమ్మెల్యే అయిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా కమిటీ పేరుతో కాలక్షేపం చేశారని, ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తామన్నారు. పంచగ్రామాల ప్రజలు అంతా ఒకే మాటకు కట్టుబడి ఉంటే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ పాదయాత్రలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనువాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే గణబాబు, జనసేన రూరల్అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు తదితర్లు పాల్గొన్నారు.



ఆదివారం కన్యాకుమారిలో భారీ వర్షాలకు రోడ్లన్నీ నదులుగా కనిపిస్తున్న దృశ్యం

# చంద్రబాబు, పవన్ భేటీ

≫ఏపీలో టిడిపి, జనసేన వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. 2014 ఎన్నికలకు ముందు పవన్ ఇంటికి చంద్రబాబు వెళ్లారు. దాదాపు పదేళ్ల తర్వాత మరోసారి ఆయన నివాసానికి వెళ్లి భేటీ అయ్యారు.

టిడిపి మహానాడులో సూపర్‌సిక్స్ పేరుతో ప్రకటించిన మినీ మేనిఫెస్టోకి జనసేన పార్టీ మరి కొన్ని అంశాలు జోడించాలని ఇప్పటికే సూచించింది. మొత్తం 10 అంశాలతో రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లనున్నాయి. యువత, మహిళలు, రైతులు, ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన అంశాల్ని జనసేన సూచించినట్లు సమాచారం. రెండు పార్టీల పొత్తు నేపథ్యంలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో ఇప్పటికే టిడిపి చేపట్టిన కార్యక్రమం పేరులోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం. టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ల ఫోటోలు ముద్రించిన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో సీట్ల సర్దుబాటుపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇదిలా ఉండగా వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలిసి వెళ్లాలా? వద్దా? అనే అంశంపై ప్రత్యేకంగా చర్చించినట్లు సమాచారం.

# సీటు పోయింది.. ట్వీట్ మిగిలింది

## మంత్రి 'అంబటి'పై అయ్యన్న సెటైరికల్ ట్వీట్

**అమరావతి, డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రిపై టిడిపి సీనియర్ నేత సిహెచ్ అయ్యన్నపాత్రుడు ఆదివారం రాత్రి పొద్దు పోయాక ట్వీట్ చేశారు. 'సీట్ పోయింది...ట్వీట్ మిగిలింది.. అయ్యయ్యో 'అంబటి' అంటూ పేర్కొన్నారు.. రాష్ట్రంలో ఇల్లులేని వారు ఎవరి ఇంటికి వెళ్లినా.. చివరకు అక్కడే స్థిరపడ తారు..' అంటూ అయ్యన్నపాత్రుడు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## వారం - వర్జ్యం

తేది : 18-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.3.14, ధనిష్ఠ ఉ.7.43,
శతభిష ఉ.5.57, వ.ఉ.9.38-11.08,
దు.మ.12.26-1.10, 2) మ.2.39-3.23
శుభసమయం ఉ.6.00-6.30,మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వారఫలం

**మేషం:** బాధ్యతలకు ప్రాధాన్యతనిచ్చి కుటుంబ అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం:** వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరమవుతుంది. ఆదాయ వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం:** శత్రువర్గం నుండి పరోక్షంగా చికాకులను ఎదుర్కొంటారు. వాహనయోగం.

**కర్కాటకం:** దిశా,దశా లేకుండా ఆలోచనలు సాగిస్తారు. వ్యాపారం చేసేవారికి అనుకూలంగా ఉంది.

**సింహం:** సౌందర్య సాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కన్య:** భూ,గృహ సంబంధితమైన విషయాలకు సంబంధించిన లావాదేవీలు సానుకూల పడతాయి.

**తుల:** ఓర్పు సహనాలను కనబరచి పనులను చక్కదిద్దుకుంటారు. ఋణ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న విధంగా వ్యవహరిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు:** అసూయా ద్వేషాలు కలిగిన వారితో వాదించకుండా దూరంగా ఉండండి. దైవదర్శనం.

**మకరం:** వృత్తి,రీత్యా కొన్ని రహస్యాలను తెలుసుకుంటారు. వేచి చూసే ధోరణిని కనబరుస్తారు.

**కుంభం:** మీలోని శాంత,గాంభీర్య గుణాలు ఉపకరిస్తాయి. రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి.

**మీనం:** ఓదార్పు కలిగే సంఘటనలు చోటు చేసుకుంటాయి. వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# వైభవంగా ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి కళ్యానోత్సవం.

- ఆలయ ఈవో కృష్ణ చైతన్య.

**ఆత్రేయపురం, డిసెంబర్ 17( ప్రభాతవార్త )**





ఆత్రేయపురం మండలంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు వేద పండితులు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయి ఈవో కృష్ణ చైతన్య తెలిపారు. ఈ ఆలయంలో భక్తులు స్వామిని దర్శించి కళ్యాణం ఉత్సవాన్ని తిలకించిన వివాహం, సంతానం కలుగుతారని, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీయానం, ఆరోగ్యం, అభివృద్ధిపొందుతారని ప్రసిద్ధిగాంచింది. కాగా స్వామి వారి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి కొత్తపేట మండలం ఏనుగు మహల్ కు చెందిన ధర్నాల శ్రీనివాస్ శ్రీమతి దేవి రాఘవ రాణి దంపతులు10 వేల రూపాయలు విరాళం అందించారు. వీరిని ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామి వారి ఫోటో, చరిత్ర పుస్తకం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాలలో ఉమా మార్కెట్ అయ్యే స్వామి ఆలయ ఈవో వై శ్రీనివాస్, సిబ్బంది లొల్ల శ్రీనివాస్,వర్మ, ఆలయ అర్చకులు వేద పండితులు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ రవాణా పై అధికారులు స్పందించండి

**సీతానగరం డిసెంబర్ 17 ప్రభాతవార్త.**


సీతానగరం మండలంలో రాజంపేట ఇసుక ర్యాంపు నుంచి అక్రమ మైనింగ్ యదేచ్ఛగా సాగుతున్న అధికారులు స్పందించడం లేదని న్యాయవాది చిడిపి నకుల సురేష్ అన్నారు. సీతానగరంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రక్కిలంక పరిధిలో రాజంపేట మీదుగా జరుగుతున్న అక్రమ మైనింగ్ పై గతంలో పలు శాఖల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ ఆయా శాఖల అధికారులు ఏలూరు మైనింగ్ శాఖ పరిధిలోకి వస్తుందని రాజమహేంద్రవరం పరిధిలో కి రాదని కాబట్టి మేము చర్యలు తీసుకోలేమని , ఏలూరు మైనింగ్ శాఖ అధికారులు రాజమహేంద్రవరం కార్యలయం పరిధి లోకు వస్తుందని అధికారులు సమస్యను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని కానీ చివరకు రాజమహేంద్రవరం పరిధిలోదని నిర్ధారించిన అనంతరం మైనింగ్ అధికారులు అక్రమ రవాణా పై తూతూ మంత్రంగా దాడులు చేసి చర్యలు తీసుకోలేదని అన్నారు. మళ్లీ ఇప్పుడు గత వారం రోజులుగా అక్రమ మైనింగ్ వ్యవహారం తిరిగి ప్రారంభమైందని దీనివల్ల ప్రభుత్వానికి ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లడంతోపాటు పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని కావున అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిచో సీబీఐ విచారణ కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం ఆశ్రయించటం జరుగుతుందని నకుల సురేష్ అన్నారు.



# శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస పూజలు

**కాకినాడ రూరల్,డిసెంబర్17(ప్రభాతవార్త):**







మండలంలోని సర్పవరం క్షేత్రంలో స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసం లో నెల రోజులపాటు ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో అష్టోత్తర, సహస్రనామాలతో పూజలు నిర్వహించి మూడుసార్లు తిరుప్పావై ప్రవచనాలను ఎన్ వి ఎల్ పి ఆచార్యులు(గిరిబాబు) వారిచే పారాయణం జరుగుతుందన్నారు. భావనారాయణ స్వామి ప్రధానాలయంలోనీ స్వామి క్షేత్రంలో, గోదాదేవి సన్నిధిలో, మనవాళ్ళ మహాముని వారి సన్నిధిలో మూడు చోట్ల పారాయణం చేసి అనంతరం పారాయణం లో పాల్గొన్న భక్తులకు బాల భోగ ప్రసాదాన్ని వితరణ చేశారు . జనవరి 14న నిర్వహించే గోదా తిరు కల్యాణం వరకు ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి జొన్నాడ భీమశంకరం తెలిపారు. వైసీపీ నాయకులు, పుల్ల చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల చందు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నేడు శ్రీ మందేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గల హుండీలను దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఈ నెల 18 వ తేది సోమవారం తెరిచి లెక్కించడం జరుగుతుందని శ్రీ మందేశ్వర స్వామి సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా వాలంటీర్లు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ వారి సమక్షంలో తెరిచి 4 నెలలకు సమాకూరిన నగదును లెక్కించుట జరుగుతుందని తెలిపారు.






# తెలుగు రాష్ట్రాలలోనే వస్త్ర జ్యువెలరీ డిజైన్స్ లో అగ్రగామి సి. ఎం.ఆర్











-తునిలో వైభవంగా ప్రారంభమైన సిఎంఆర్ షాపింగ్ మాల్

-డ్యాన్సులతో ఊర్రూతలూగించిన సినీ తారలు పాయల్ రాజ్ పుత్ నేహా శెట్టి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

తెలుగు రాష్ట్రాలలోనే అతిపెద్ద వస్త్ర,జ్యువెలరీ వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్ మాల్ అని ప్రముఖ సినీ తారలు పాయల్ రాజ్ పుత్, నేహా శెట్టి అన్నారు. తుని వీర్రాజు థియేటర్ పక్కన సిఎంఆర్ షాపింగ్ మాల్ ను సినీతారలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, ప్రముఖ ల్యాండ్ లార్డ్ టిడిపి వర్కింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు పాల్గొనగా మొదటి కొనుగోలును ప్రముఖ వ్యాపారవేత్త చక్కా సూర్యనారాయణ చేశారు. సిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్ర సౌరభం మన తునిలో లభిస్తుందని ప్రజలు తమకు కావలసిన అన్ని రకాల వేడుకలకు సిఎంఆర్ తగువిధంగా అన్ని మోడల్స్ లో కుటుంబం అంతటికి నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తాను సొంతంగా మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరి ఎవరు ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తుందన్నారు.సీఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మా వూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 29వ షోరూమ్ లో తునిలో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల స్టైల్స్, డిజైన్స్ లభిస్తాయన్నారు.తమ వద్ద అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో లభించే విధంగా లక్షలలో డిజైన్లు, వెరైటీలు లభిస్తాయన్నారు. సినీ తారలు పాయల్ రాజ్ పుత్,నేహా శెట్టి సందడిచేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతి ప్రజ్వలన చేసి అన్ని సెక్షన్లు తిరుగుతూ షోరూంలో ఉన్న అన్ని రకాల డిజైన్లు పరిశీలించారు. సిఎంఆర్ గత 40 సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి, డిజైన్లకు ప్రత్యేకత నిస్తూ తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. అభిమానులతో సెల్ఫీలు తీసుకుని డాన్సులు వేస్తూ తుని ప్రజలను ఉర్రూతలూగించారు. సీఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని కొనియాడారు.సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ ఆఫర్ లకు తుని పరిసర ప్రాంతాల నుండి ప్రజలు తరలిరావడంతో రోడ్లన్ని జనసంద్రంతో నిండి ట్రాఫిక్ కు అంతరాయమై పండుగ వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు.

## -ఆశీర్వదించాలని వినతి - పిసిసి అధ్యక్షులు గిడుగు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్17,(ప్రభాతవార్త).**

రాష్ట్రంలో రానున్న ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రూపకల్పన జరుగుతోందని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.స్థానికంగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున యొక్క ఆదేశాల మేరకు వారి ఆమోదం మేరకు పార్టీ ఎన్నికల ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. ఏ విధంగా అయితే కర్ణాటక తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ముఖ్యాంశాలతో ప్రోగ్రాం లోకి వెళ్లనున్నామన్నారు.జనవరి 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పార్టీ అంతరంగా అంతా కూడా కలిపి సమావేశంలో నిర్ణయిస్తారన్నారు.ఈనెల 13,14,15 తేదీల్లో విజయవాడ లోని పార్టీ కేంద్ర కార్యాలయం పార్టీకి సంబంధించి నటువంటి అంశాల మీద చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా కోఆర్డినేషన్ కమిటీ పెద్దలతోను, పార్టీలో ఉన్నటువంటి సీనియర్ నాయకులు అందరితో కూడా విధానపరమైనటువంటి నిర్ణయాల గురించి చర్చించామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులందరికీ ఓరియంటేషన్ ప్రోగ్రాం పెట్టాలని పార్టీ నిర్ణయించిందని,కేంద్రానికి సంబంధించిన అంశాల్లో ప్రత్యేక హెూదా,పోలవరం జాతీయ ప్రాజెక్టు,విభజన హామీలు అమలు తో పాటు రాష్ట్రానికి సంబంధించి కొన్ని ప్రాధాన్యత అంశాలు రైతాంగానికి,యువతకు మహిళలకు సంబంధించిన అంశాలపై చర్చిస్తామని అన్నారు.గత టీడీపీ ప్రభుత్వం,నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసారని ఈ రెండు చూసిన తర్వాత 2004 నుంచి 2014 వరకు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చాలా బాగున్నాయని ప్రజల్లో వుండిపోయిందన్నారు. ఎవరు కూడా కేంద్ర ప్రభుత్వానికి నిధులు గాని ఈ రాష్ట్రానికి రావలసినటు వంటి ప్రత్యేకమైన హక్కులను కూడా సాధించలేకపోయారని విమర్శించారు. రాష్ట్రానికి సంబంధించి ఉచిత విద్యుత్ దగ్గర నుంచి, ముస్లిం మైనార్టీలకి రిజర్వేషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, పెన్షన్స్, ఇందిరమ్మ అనే కాన్సెప్ట్ తీసుకొని ప్రతి గ్రామాన్ని ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ విలేజ్ గా తయారు చేసుకోవడం కోసం అంగన్వాడి సెంటర్స్ ఇలా అన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని గిడుగు వివరించారు.అలాగే కలెక్టర్లను బదిలీ చేయడం తెలుసు, ఎస్పీలను బదిలీ చేయడం తెలుసు కానీ రాష్ట్రంలో జగన్ కొత్తగా ఎమ్మెల్యేల బదిలీ కార్యక్రమం చేపట్టారని పీసీసీ అధ్యక్షులు గిడుగు అన్నారు.ఒక నియోజక వర్గంలో చెల్లని రూపాయి,వేరే నియోజక వర్గంలో ఎలా చెల్లుబాటు అవుతుందో జగన్ చెప్పాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ పెర్ఫార్మెన్స్ ఉంటుందిగాని ఇక్కడేమో ఎమ్మెల్యేలను చూడడం ఏమిటో అని వ్యంగంగా మాట్లాడారు. రాష్ట్రం వైసీపీ పాలన అంతా మాఫియాలతో, స్కాంలతో నిండి పోయిందన్నారు.నిత్యం కోట్లాది రూపాయల నగదు మద్యం షాపుల నుంచి ఎవరెవరికి వెళు తుందో గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కి మద్దత్తు గా నినాదాలు చేశారు.సమావేశంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు,చీకట్ల అబ్బాయి,గెడ్డం సురేష్ బాబు, వంటెద్దు బాబీ, అయితాబత్తుల సుభాషిని,కుడుపూడి శ్రీను,ముషిణి రామకృష్ణారావు, మహమ్మద్ అరీఫ్,అడపా మాచర్రావు,వస్కా బాబు,రమణ దామిశెట్టి జయ ,దోనిపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు శివరామకృష్ణ

**శంకవరం డిసెంబరు 17 ప్రభాతవార్త**

తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణ ఆరాపించారు మండలంలోని ఒంటిమామిడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ధాన్యం రైతులను ఆదుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది ఆరుదలకు వచ్చిన ధాన్యం సైతం కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వలన రైతుల నష్టపోయారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ధాన్యం రాశులు సైతం నీట మునికి అన్నదాతలు కల్లాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతులు,కౌలు రైతుల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అనేక ఇబ్బదులు పడుతున్నారు. ముందస్తు చర్యలు తీసుకుని ధాన్యం కొనుగోలు చేసి ఉంటే నష్టపోయే వారం కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే ఈ ప్రభుత్వం తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తొండంగి మండల టిడిపి ప్రెసిడెంట్ చొక్కా అప్పారావు, రాష్ట్ర రైతు కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ, మాజీ జడ్పిటిసి చొక్కా కాశీ, మాజీ ప్రెసిడెంట్ యడ్ల సూరిబాబు,మండల ఎస్సి సెల్ సెక్రటరీ పెదపూడి గవరయ్య, యేశీబు, మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యానాం నవోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యానం డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం జవహర్ నవోదయ విద్యాలయ యానంలో చదువుకొని దేశ విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము నవోదయలో జరిగింది. ఈ సభకు 1988 నుండి చదువుకున్న,సుమారు 120 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.సభకు అధ్యక్షత వహించిన విద్యాలయ ప్రిన్సిపాల్ టీ.వీ.ఎస్. ప్రకాశరావు వివిధ రంగాలలో విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరిస్తూ మునుముందు యానాం నవోదయ దేశము దర్శించదగ్గ నవోదయాలలో ఒకటి కాగలదని ఆకాంక్షించారు.నేటి యువత తన శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవటానికి, ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.యువత తమ శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, చిన్న చిన్న వాటికి కృంగిపోవడం లాంటి బలహీన మనస్తత్వం నుంచి బయటకు రావాలని సూచించారు.నవోదయ విద్యాలయాలు దేశంలోనే తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని ఈ విద్యాలయాలలో చదువుకొని వివిధ స్థాయిలలో స్థిరపడిన విద్యార్థుల రాకతో విద్యాలయలో పండగ వాతావరణం కనిపించిందని ఆనందం వ్యక్తం చేశారు.విద్యాలయలో ఏర్పాటుచేసిన ఐ లవ్ జే.ఎన్.వి. యానం సెల్ఫీ సైన్ బోర్డును ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు చక్కని విద్య తో పాటు ఈ కాలానికి కావలసిన జీవిత నైపుణ్యాలు నేర్పుతున్నాయని తాము ఇంత మంచి స్థితిలో ఉండటానికి నవోదయ విద్యాలయాలే కారణమని ఎప్పటికీ రుణపడి ఉంటామని నవోదయ విద్యాలయకు అన్ని సహాయ సహకారాలు తమ నుండి అందిస్తామని అన్నారు. పూర్వ విద్యార్థులంతా విద్యాలయాన్ని సందర్శించి తాము చదువుకున్నప్పటికీ ఇప్పటికీ విద్యాలయ ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రస్తుత ప్రిన్సిపాల్ విద్యార్థుల కొరకు ఎన్నో అత్యాధునిక సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. అనంతరం ప్రస్తుత విద్యార్థులతో మమేకమై వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించి వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.అనంతరం ప్రస్తుత విద్యార్థులతో వివిధ ఆటలు ఆడి తమ పూర్వ స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కె బేగం, విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు ఆర్.వి.శర్మ, సీనియర్ ఆధ్యాపకులు ఎస్ సాంబశివరావు ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగటానికి సహకరించిన సమస్త సిబ్బందిని ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.




# ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం.

**మామిడికుదురు.డిసెంబరు17 ప్రభాతవార్త.**

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో ఆదివారం తీర్ధపు బిందెతో గ్రామోత్సవంతో ధనుర్మాస మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు.దీనిలో భాగంగా స్వామి వారి సన్నిధిలో కొలువు తీరిన ఆండాళ్ తాయార్(గోదాదేవి) కి ధనుర్మాస పూజలు చేశారు. దీనిలో భాగంగా మేళతాళాలు తీర్ధపు బిందెతో తెల్లవారు జామున తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు.నిత్యార్చన సేవాకాలం,నివేదన,నిత్యహోమం, బలిహరణ,మంగళా శాసనం,తీర్ధ ప్రసాద వినియోగం,గోష్ఠి తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ ఆధ్వర్యంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి పర్యవేక్షణలో ఈ పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిండు శోకంతో బీబీ ఫాతిమా జహెరా వర్ధంతి.

**మామిడికుదురు.డిసెంబరు17 ప్రభాతవార్త.**




ఇస్లాం మత వ్యవస్థాపకులు మహమ్మద్ ప్రవక్త తనయురాలు షహజాదీ బీబీ ఫాతిమా జహెరా వర్ధంతిని ముస్లింలు ఆదివారం నిండు శోకంతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలం లోని పాశర్లపూడి దర్గాలో మహిళల మజ్లిస్ లు జరిగాయి.ప్రతీ ఏటా ముస్లిం క్యాలెండర్ ప్రకారం ఆఖర్ నెల మూడవ తేదీన ఈ మజ్లిస్ జరుగుతుంది.దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక దర్గా కావడంతో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తులతో ఆ ప్రాంతమంతా కిటకిట లాడింది.ఈ దర్గా ప్రత్యేకత ఏమిటంటే గర్భగుడిలో మహిళలకు మాత్రమే ప్రవేశం ఉంటుంది.గర్భిణీ స్త్రీలకు, పురుషులకు ప్రవేశం ఉండదు.వారు దర్గా వెలుపలే ఉండాలి.ఇక్కడ కోరిన కోర్కెలు అన్నీ నెర వేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.క్రీస్తుశకం 1460 లోముస్లిం మహిళలు ఈదర్గా ను స్వయంగా నిర్మించారనే కథనం వాడుకలో ఉంది. ముస్లిం మహిళా లోకానికి బురఖా గురించి చాటి చెప్పిన ఆదర్శ మహిళ బీబీ ఫాతిమా జహెరా.మహమ్మద్ ప్రవక్త కూడా తన కుమార్తె ను దేవదూత గా ఆరాధించే వారు.ముస్లింలు ఆరాధించే హజ్రత్ ఇమామ్ హుస్సేన్,ఇమామ్ హసన్, షహజాదీ బీబీ జైనబ్ ల మాతృమూర్తి బీబీ ఫాతిమా జహెరా కు ఎనలేని ప్రాముఖ్యత ఉంది.తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రక్క రాష్ట్రాలకు చెందిన మహిళలు కూడా ఈ షహాదత్ కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం.భక్తులందరూ ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. దర్గా వెలుపల పురుషులు,పిల్లలు తలనీలాలు అర్పించారు.వచ్చిన భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్థానిక భక్త బృందాల వారు అన్ని ఏర్పాట్లు చేయగా, బీబీ ఫాతిమా జహెరా దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# ఆత్రేయపురంలో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలకు సిద్ధం. - ఆలయ చైర్మన్ నాగబాబు

**ఆత్రేయపురం, డిసెంబర్ 17( ప్రభాతవార్త)**



ప్రసిద్ధ ఆలయాల మండలం గా ప్రసిద్ధిగాంచిన ఆత్రేయపురం లో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలకు ఆలయ చైర్మన్ య లమర్తి నాగబాబు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వందల సంవత్సరాలుగా ఇక్కడ ఒక పుట్టలో స్వామి వారు వెలసినందున భక్తులు ఆలయాన్ని నిర్మించారు. చాలా కాలం నుంచి ఈ ఆలయంలో పూజలు నిర్వహించిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందనిభక్తుల విశ్వాసం. దీన్ని పురస్కరించుకుని ఈ గ్రామంలో భక్తులు ప్రజలు ఆలయాన్ని నిర్మించి, కళ్యాణ మండపాన్ని కూడా నిర్మించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి భారీ విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేశారు. ఇక్కడి ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటి కుర్తి భాస్కర శ ర్మ ఆధ్వర్యంలో వేద పండితులుఅభిషేకాలు పూజలు కళ్యాణోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయం భక్తులు సాయంతో నిర్వహించబడుతుంది. షష్టి ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఆలయాన్ని దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. అందుకు తగిన ఏర్పాటులను ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ నిర్వహిస్తారు.

# 20న జిల్లా స్థాయి కౌశల్ ప్రతిభా పోటీలు.. జిల్లా కో-ఆర్డినేటర్ బిఎస్ఎన్ మూర్తి..

**అంబాజీపేట, డిసెంబర్ 17,ప్రభాతవార్త..**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయి కౌశల్ ప్రతిభా పోటీలు ఈనెల 20న అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో నిర్వహించనున్నట్లు కౌశల్ ప్రతిభ జిల్లా కో-ఆర్డినేటర్ బి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక హైస్కూల్లో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.కమల కుమారి ఆదేశాల మేరకు కౌశల్ పోటీలను కేవలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మాత్రమే నిర్వహించనున్నామన్నారు. పోటీలు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ అనే రెండు విభాగాలలో జరుగుతాయన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొంటారని,క్విజ్ మాస్టర్ గా టి.ఎస్.వి.ఎస్. సూర్యనారాయణమూర్తి, పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వాహకులుగా ఆప్కాస్ట్ అకడమిక్ కో-ఆర్డినేటర్ పి.వి. బ్రహ్మానందం వ్యవహరిస్తారన్నారు. ఈ పోటీలకు విజ్ఞాన భారతి రాష్ట్ర సభ్యులు పి.వి.ఎల్.ఎన్. శ్రీరామ్ పరిశీలకునిగా వ్యవహరిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా బిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కౌశల్ విజ్ఞానంతో పాటు టెక్నాలజీ పట్ల అవగాహన పెంపొందించడమే కౌశల్ పోటీల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచుతాయని జిల్లా సైన్స్ అధికారి జి.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం. కె. సాయిరాం, పిఎంసి చైర్ పర్సన్ అరిగెల రామతులసి, కౌశల్ జాయింట్ కో-ఆర్డినేటర్ ఆర్. భాస్కరరావు, స్టాఫ్ సెక్రటరీ వెన్నపు సత్యనారాయణ, బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిర్ల గెలుపే లక్ష్యంగా" - వైఎస్సార్ సిపి సోషల్ మీడియా వారియర్స్ పాదయాత్ర

**రావులపాలెం, డిసెంబరు 17(ప్రభాతవార్త)**

తన గెలుపును ఆకాంక్షిస్తూ పాదయాత్ర చేసిన వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం సభ్యులకు కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కొత్తపేట నియోజకవర్గంలో మరోసారి గెలుపొందాలని, రాష్ట్రంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ ఆదివారం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ సుమారు 150 మంది రావులపాలెం కళా వెంకట్రావు జంక్షన్ వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాటి శివకుమార్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. రావులపాలెం లో మొదలైన పాదయాత్ర సుమారు కొత్తపేట మీదుగా సుమారు 27 కిలోమీటర్లు సాగింది. మార్గమధ్యంలో ఎమ్మెల్యే చిర్ల సోషల్ మీడియా వారియర్స్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం అయినవిల్లి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రి అశోకరెడ్డి, చిర్ల శ్రీనివాసరెడ్డి (వాసు), దండు సుబ్రహ్మణ్య వర్మ, గూడపాటి ప్రవీణ్, కొల్లి బాలు, సోషల్ మీడియా విభాగం కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన..

## మండల యూనియన్ కార్యదర్శి కె. వెంకటలక్ష్మి

**రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ ల నిరసన కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కలింకోట నూకరత్నం తెలిపారు. అంగన్ వాడీ సమస్యలను పరిషరించడం లో స్పందించక పోవడంపై నిరసన అని వెంకటలక్ష్మి అన్నారు

# గోకవరంలో నేషనల్ పెన్షనర్స్ డే కార్యక్రమం

**గోకవరం డిసెంబర్ 18 ప్రభాత వార్త**

డిఎస్ నకారా జయంతి సందర్భంగా ప్రతి ఏటా డిసెంబర్ 17వ తారీఖున జరిగే నేషనల్ పెన్షనర్స్ డే పురస్కరించుకుని గోకవరం మండల రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా పెన్షనర్స్ డే నిర్వహించారు. తొలుత నకార చిత్రపటానికి పుష్పాలంకరణ చేసిన పిదప కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సభలో సంఘ నాయకులు మాట్లాడుతూ నకారా ఆనాడు చేసిన పోరాట ఫలితమే నేటి పెన్షనర్లకు పెన్షన్ వచ్చుటకు కారణం కావున అనునిత్యం వారిని పెన్షనర్లు స్మరించు కోవాలన్నారు.తరువాత 70 సంవత్సరములు వయస్సు పైబడిన పదిమందికి దుస్సాలువాతో పుష్పమాలతో అలంకరించి బహుమతిని అందజేసి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ ప్రెసిడెంట్ జిహెచ్ఎం రామకృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ ఎం .చిన్నికృష్ణ,సెక్రటరీ పి. పాపారావు, ట్రెజరర్ వర్మ మరియు జీవితకాల అధ్యక్షులు జక్కా గవర్రాజు



# సుంకర కుటుంబానికి పరామర్శ

**అమలాపురం,డిసెంబర్17,ప్రభాతవార్త.**


పిత్రు వియోగంతో బాధపడుతున్న అమలాపురం వైఎస్సార్ సీపీ నేత సుంకర సుధను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు.పట్టణ 1వవార్డు కౌన్సలర్ సుంకర పార్వతి భర్త సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.హౌసింగ్ బోర్డ్ కాలనీ లో వుంటున్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుధ కుటుంబాన్ని మంత్రి పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. అదేవిధంగా పిత్రు వియోగం తో బాధపడుతున్న వైసిపి నేత సుంకర సుధను పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీను, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ముల్లేటి వెంకటేశ్వరరావు, తోపెల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పరామర్శించారు. సత్యనారాయణ రావు మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి ఆ కుటుంబానికి సానుభూతిని తెలిపారు.




# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో కొలువైన శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోరంగి నదీతీరంలో కొలువైన స్వామివారి షష్టి మహోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కల్యాణంకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ హాజరయ్యి విశేష పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేవస్థానం అధికారి ఖండవల్లి రామకృష్ణ తదితరులు దుస్సాలువాకప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివ పాల్గోన్నారు. ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరణ... సుబ్రహ్మణ్యం షష్టి మహోత్సవాన్ని పురస్కరించు కుని స్వామివారి ఆలయాన్ని విద్యుతీపాలతో అందంగా అలంకరించారు. దర్శనానికి అధికసంఖ్యలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే బారికేడ్లను. పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం తెలిపారు.



# ఆర్టీసీ గిఫ్ట్ స్కీంవిజేతల ఎంపిక

**అమలాపురం,డిసెంబర్17,ప్రభాతవార్త**

ఎ.పి.యస్.ఆర్.టి.సి అమలాపురం డిపోలో రాజమండ్రి అల్ట్రా పల్లెవెలుగు, ఓడలరేవు పల్లెవెలుగు రూటులలో ప్రవేశపెట్టిన గిఫ్ట్ స్కీం డిసెంబరు 2023 మొదటి పక్షం లో భాగంగా శనివారం వారం లక్కీ డిప్ డ్రా తీసి విజేతలను ఎంపిక చేసి విలువైన బహుమతులను అందజేయటం జరిగింది.ఈ డ్రాలో అంబాజీపేట కు చెందిన కె. సాయి మణి, ఓడలరేవు కు చెందిన కీర్తన బహుమతులు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు డిపో మేనేజర్ సిహెచ్ ఎస్ ఎన్ మూర్తి శుభాకాంక్షలు తెల్పుతూ, ప్రయాణికులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ప్రతిమా కుమారి,ఒ.పి.ర్.యస్, ఇంచార్జ్ వరహాలబాబు,సెక్యూరిటీ ఇంచార్జ్ కుంచె రామారావు, ప్రయాణికులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# యానంలో క్రిస్మస్ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా బెజవాడ గార్డెన్ లో ఎమ్మెల్యే కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన స్థలంలో సాయం త్రం 4 గంటల నుంచి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు శర వేగంగా జరుగుతున్నాయి.ఈ క్రిస్మస్ సందేశాన్ని సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవరెండ్ బిహెచ్బి మూర్తిరాజు, హేర్మోన్ మినిస్ట్రీస్ పాస్టర్ డాక్టర్ ఎమ్ జోషఫ్ కిషోర్ వినిపించ నున్నారని అనంతరం ప్రేమవిందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావున యానాం నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవసోదరులు అధికసంఖ్యలో క్రిస్మస్ వేడుక కు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జాతికోసం పాటు పడేవారికి మద్దత్తు...మల్లాడి పిలుపు

**అమలాపురం,డిసెంబర్17,ప్రభాతవార్త**

మత్స్యకార భరోసా విషయంలో కేవలం ముమ్మిడివరం నియోజకవర్గం లోనే కాకుండా అమలాపురం,రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో కూడా అమలు చేయాలని పుదుచ్చేరి ఢిల్లీ అధికార ప్రత్యేక ప్రతినిధి,మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. సముద్రంలో చమురు, సహజవాయువు సంస్థల కార్యకలాపాల వల్ల మత్స్యసంపదకు అపార నష్టం వాటిల్లుతోందని,దీని వల్ల వేటే జీవ నాధారంగా చేసుకున్న అగ్నికుల క్షత్రియులంతా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అమలాపురంలో ఆదివారం అగ్నికుల క్షత్రియ ఆత్మీయ కలయిక,కార్తీక వనసమారాధన కార్యక్రమం అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెమ్మాడి సాయిబాబు అద్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా పుదుచ్చేరి మాజీ మంత్రి కృష్ణారావుతోపాటు జనసేన పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఇంఛార్జి బొమ్మిడి నాయకర్, బీజేపీ నాయకుడు కర్రి చిట్టిబాబు, టీడీపీ నాయకుడు నాగిడి నాగేశ్వరరావు, హైకోర్టు అడ్వకేట్ కొల్లు త్రినాధ్‌వర్మ తదితర నాయకులు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. గతంలో కొంత మంది నాయకులను గెలుపే లక్ష్యంగా పనిచేసి గెలిపించు కున్నామని,అయితే గెలిచిన తరువాత కులాన్ని వదిలేసిన పరిస్థితి ఉందని అన్నారు. అయితే రాబోయే ఎన్నికల్లో ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా జాతికోసం పాటుపడే వారిని గెలిపించు కునేందుకు అంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు. తాలూకా సంఘ నాయకులు పలు అంశాలపై మాట్లాడారు.సమావేశంలో అగ్నికుల క్షత్రియులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా అమలాపురం తాలూకా సంఘానికి స్థలమున్నప్పటికీ భవనం నిర్మాణం కాక సుదీర్ఘకాలంగా శిధిలావస్థలో ఉన్న భవనంతోనే కాలం గడుపతున్నామని, దీనిపై ఎంతమంది నాయకులకు, ప్రజాప్రతినిధులు విన్నవించుకున్నా కనీస స్పందన లభించలేదని తాలూకా సంఘ అధ్యక్షుడు పెమ్మాడి సాయిబాబు సభ దృష్టికి తీసుకువచ్చారు.

స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి భవన నిర్మాణానికి రూ.50 లక్షల సీఎస్సార్ ఫండ్ ద్వారా విడుదల చేయిస్తానని తెలిపారు.లేని పక్షంలో తన తమ ఫౌండేషన్ నిధులు రూ.5లక్షలు వెచ్చించి భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.అలాగే ప్రతీ యేటా వనసమారాధన ద్వారా వేలాది మంది ఐక్యంగా కలుసుకుని పలు అంశాలపై చర్చించేందుకు అమలాపురం తాలూకా సంఘం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మాడి వీర్రాజు, పోతాబత్తుల ఆంజినేయులు, చింతా మహానాగరాజు, పాల వెంకటేశ్వరరావు,చిప్పల సుబ్రహ్మణ్యం,లంకే భీమరాజు, కొప్పాడి వెర్రియ్య,అంగాడి శ్రీను, మల్లాడి ఉమామహేశ్వరరావు, బర్రె సీతారత్నం,కొపనాతి వెంకటేశ్వరరావు,బీఎన్ మూర్తి, కొల్లు నాగేశ్వరరావు,వైదాడి నూక రాజు, ఓలేటి ప్రకాశరావు , కోలా లక్ష్మన్, పట్టా సత్తిబాబు, కొప్పాడి రామ తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రపురం లో షష్టి మహోత్సవములు

**కిర్లంపూడి డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**



కిర్లంపూడి మండలం రామచంద్రపురంలో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తొమ్మిదవ షష్టి మహోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో రాజరాజేశ్వరీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 13 నుంచి 18 వరకు ఆలయ ధర్మకర్త తుమ్మలపల్లి సత్యనారాయణ దివ్య ఆశీస్సులతో శ్రీమతి తుమ్మలపల్లి సత్య వెంకట సూర్య కుమారి ఆధ్వర్యంలో షష్టి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 18న సోమవారం ఉదయం ఏకాదశి రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ, లక్ష్మీ గణపతి రుద్రాభిషేకం, వల్లీ దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్య స్వామి వారి అభిషేకం, సుబ్రహ్మణ్య హెూమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న రాత్రి షష్టి జాగరణ వేడుకలు, విద్యుత్ దీపాల అలంకరణ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈనెల 21న గురువారం ఉదయం 9 గంటల నుంచి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహక కమిటీ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తుమ్మలపల్లి రమేష్, సాయి చంద్రశేఖర్, జోగేంద్రనాథ్, బండారు బ్రదర్స్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



# సవిత్ర కాటకాగ్ని చయన మహా యాగం

**పిఠాపురం డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

పిఠాపురం పట్టణంలో రాజావారి కోట ఆవరణలో ఈనెల 23 తేదీ నుండి 27వ తేదీ వరకు సవిత్ర కాటకాగ్ని చయను మహాయాగం నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు అల్లంరాజు సత్యనారాయణ శర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక శ్రీపాద బాపనచార్యుల మహా అన్నదాన ట్రస్ట్ వంగల వారి వీధి శ్రీ భావనాచార్యుల గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాగం వివరాలు వెల్లడించారు. 23వ తేదీన ఉదయం అఖండ సిద్ధ ,మంగళ స్తోత్ర పారాయణము జరుగుతాయన్నారు. అలాగే ఉదయం అభిషేకము మధ్యాహ్నం అన్న సమారాధన సాయంత్రం పల్లకి సేవ రాత్రి దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా నామ సంకీర్తన, నవగ్రహ హెూమము ఆయుష్ హెూమం అశ్వమేధములు అచిత్ర పారాయణం నిర్వహించినట్లు తెలిపారు .బ్రహ్మ విష్ణు మహేశ్వర సంయుక్త రూపమైన జగద్గురువులు శ్రీ దత్తాత్రేయల వారి మూల అవతారమైన స్వీపాద శ్రీవల్లభ స్వామి పిఠాపురం పట్టణంలో జన్మించారు. కావున పరమాత్మ స్వరూపము అయిన మన బిడ్డలు పూజించుకుందాం, ఆదరిద్దాం, అనే నినాదంతో లోక కళ్యాణ్ అర్ధం ప్రతి ఒక్కరు సవిత్ప కాటకాగ్ని యాగంలో పాల్గొవాలని కోరారు. కార్యక్రమంలో బాపనా చార్య గృహ పురోహితులు చంద్రభట్ల నాగేంద్ర శర్మ ,కోట సతీ తదితరులు పాల్గొన్నారు

# పేరూర్ సర్పంచ్ అరుణ పనితీరు భేష్ ...

## అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి విశ్వరూప్

**అమలాపురం రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

అమలాపురం రూరల్ గ్రామం పేరూరు లో ఆదివారం అభివృద్ధి పనులు శంకుస్థాపన, సిసి రోడ్ పనులు ప్రారంభ కార్యక్రమాలు సందర్బంగా పేరూర్ గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ విచ్చేశారు , ఈ కార్యక్రమంలో భాగంగా బిసి కల్యాణ మండపం అప్ స్టేయిర్ పనులు కోసం మంత్రి విశ్వరూప్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు, రెండవదిగా దూడల వారి స్ట్రీట్ సిసి రోడ్ పనులను జీపీ ఎంపీ నిధులు మరియు సచివాలయం నిధులుతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ప్రారంభించారు, అనంతరం రజకపేటలో రజక కామ్యూనిటీ భవన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ సర్పంచ్ అరుణ డేవిడ్ గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న తీరు పలువురికి ఆదర్శం గా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలామణిరుద్ర, అమలాపురం ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మిబాబు, ఉప సర్పంచ్ కూడుపూడి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు చోళ్లంగి సుబ్బురామ్, దొంగ ఆంజనేయులు, వాసంశెట్టి శ్రీనివాస్, సచివాలయం పాలక వర్గ సభ్యులు చొల్లంగి సుజాత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూనబోయిన శ్రీరంగ,వైస్సార్సీపీ నాయకులు యిళ్ల ఏడుకొండలు, మొటూరి సత్తిబాబు, చింతపల్లి ఆంజనేయులు, పితాని రాధ, సచివాలయ సిబ్బంది సచివాలయ కన్వినర్లు, గృహసారదులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ రాజ్ ఏఇ రాధాకృష్ణ, వాలంటీర్లు పాల్గొన్నారు.



# జగనన్నను వీడే ప్రసక్తే లేదు..

## -నా కుమారుడు ఎమ్మెల్యే చంటి బాబుకు తగిన గుర్తింపు ఇచ్చారు -ఎమ్మెల్యే తండ్రి జ్యోతుల రామస్వామి

**గండేపల్లి డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**



తన కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, జగనన్నను వీడే ప్రసక్తే లేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తండ్రి జ్యోతుల రామస్వామి తెలిపారు.అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుని ఎవరికి టిక్కెట్టు ఇచ్చిన తాము కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కే పని చేస్తామని రామస్వామి "ప్రభాతవార్త"తో తెలిపారు. తన కొడుకును తనను కొన్ని పార్టీల నేతలు వాడుకున్నారే తప్ప తమకు ఏనాడు గుర్తింపు ఇవ్వలేదని, కనీసం తాము కష్టకాలంలో ఉన్నప్పుడు పలకరించలేదని అటువంటి పరిస్థితుల్లో తమను గుర్తించి వెన్ను తట్టి భరోసా ఇచ్చింది జగనన్న నేనని తెలిపారు. అదేవిధంగా తన మనవరాలు వివాహానికి ఇర్రిపాక వచ్చి ఆశీర్వదించిన నేతను మేము మరువలేమని పార్టీ విజయానికి కృషి చేస్తామని రామస్వామి చెప్పారు.

# డిసెంబర్ 18 వ తేదీ సోమవారం యధాతధంగా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి స్పందన

## కలెక్టర్ డా కే.మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి స్పందన కార్యక్రమం డిసెంబర్ 18 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. అదేవిధంగా డివిజన్ స్థాయి లో ఆర్డీవో, మునిసిపల్ స్థాయి లో కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలు నుంచి సంబంధిత సిబ్బంది ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10 గంటలనుంచి మ.1గంట వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ, మునిసిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయాలలో స్పందన ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరించాలన్నారు."మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం" డిసెంబర్ 18, 2023న ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడంలో భాగంగా "మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం" రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వారిచే సోమవారం ఉదయం 11 గంటలకు తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి నుంచి ప్రారంభించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ మాధవీలత తెలిపారు. జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టరేట్ నందు, అదే విధంగా మునిసిపల్ , మండల ప్రధాన కేంద్రాల పరిధిలో జరిగే కార్యక్రమాలలో మంత్రులు, జెడ్పీ చైర్మన్లు, ఎంపి , ఎమ్మెల్సీ లు , ఎమ్మెల్యే లు, చైర్మన్లు, డైరెక్టర్లు , ఆయా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆదిత్య లో విజయవంతంగా ముగిసిన ఛాంపియన్ షిప్ పోటీలు

## -మెన్,ఉమెన్ ఓవరాల్ చాంప్ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల

**గండేపల్లి డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ ప్రాంగణంలో కాకినాడ జె,ఎన్.టి.యు.కె సెంట్రల్ జోన్ పరిధిలోని కళాశాలల అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ -2023-2024 పోటీలు విజయవంతంగా ముగిశాయి. అత్యధిక విభాగాలలో ఆదిత్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు మెడల్స్ సాధించారు.మెన్ ఉమెన్ ఓవరాల్ చాంప్ గా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నిలిచింది.ఈ సందర్భంగా బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆదిత్యా విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా ఎన్. సతీష్ రెడ్డి,జే.ఎన్.టి.యు.కే. స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి శ్యామ్ కుమార్ లు చేతుల మీదగా విజేతలకు మెమొంటోలు,ప్రశంసా పత్రాలను అందజేశారు. డీన్ జే.డి.వెంకటేష్, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.అథ్లెటిక్స్ విభాగంలో వివిధ పోటీలలో పాల్గొనేందుకు జె.ఎన్.టి.యు.కె. సెంట్రల్ జోన్ పరిధిలో గల వివిధ కళాశాలలకు చెందిన 238 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేసారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పోటీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కగా నిర్వహించినందుకు సహకరించిన అడ్మిన్ సిబ్బంది,ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్,క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.








# మహారాణి కాలేజ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

## -20 ఏళ్ల తర్వాత బికామ్ విద్యార్థులు ఒక్కటయ్యారు..

## -ఆటపాటలతో.. నాటి స్మృతులతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

**పెద్దాపురం/గండేపల్లి డిసెంబర్ 17 (ప్రభాతవార్త):**

పెద్దాపురం మహారాణి కాలేజీలో 2000- 2003 విద్యా సంవత్సరంలో బికామ్ డిగ్రీ చదివిన విద్యార్థిని విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత తమ కుటుంబ సభ్యులతో తోటి స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపారు. పెద్దాపురం ముప్పన వారి గాలి బంగ్లాలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటపాటలతోనూ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు. తమ తోటి స్నేహితులను కుటుంబ సభ్యులకు పరిచయం చేస్తూ వారి వారి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం చిన్నారులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. 20 సంవత్సరాల తర్వాత అందరూ ఒక్కటైన సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలు,శంకర్, జగదీష్, జ్యోతి, కుమార్, రాజు, రాంబాబు, శ్రీను కుమార్, ప్రసాద్, వీరు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు మాక్ టెస్ట్..

**అంబాజీపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త..**

బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నిరుద్యోగ యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగుల నియామకానికి సంబంధించి అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఈ నెల 24న ఉదయం 9 గంటలకు మాక్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘ అధ్యక్షులు నందిక వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మాక్ టెస్టు కు సంబంధించి కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ డీసీపీ మోకా సత్తిబాబు ఆధ్వర్యంలో శ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోకా రమాదేవి సౌజన్యంతో మాక్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. మాక్ టెస్టో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేస్తామన్నారు. 100 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీర రవికుమార్, నెల్లి వీర్రాజు,ఎల్. వెంకటేశ్వర్లు,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఆక్రమణల చెర నుండి దేవస్థానం భూమి విముక్తి...

## ఏడిద సంగమేశ్వర ఆలయ ఆవరణ అభివృద్ధి...

## తోట చొరవ తో భూ సర్వే...

## చేకూరిన 30 సెంట్ల స్థలం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఏడిద సంగమేశ్వర స్వామి వారి ఆలయం భూమి ఆక్రమణ కు గురి కాగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవ తో సర్వే ఏర్పాటు చేశారు. దీంతో ఆలయం పక్క నున్న 30 సెంట్లు ఆక్రమణల చెర లో ఉన్నట్లు గుర్తించారు. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రామిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ బురిగా ఆశీర్వాదం లు ఈ స్థలం సాధన కు విశేష కృషి చేసారు. దీంతో దశాబ్దాలుగా ఆక్రమణ లో ఉన్న దేవుడి భూమి ని దేవస్థానం స్వాధీనం చేసుకుంది. పల్లం చెను కావడం తో అక్కడ దేవాలయం నిధులు సుమారు రు 2.50 లక్షల తో మేరక పనులు చేపట్టారు. గతంలో ఈ ఆలయం చుట్టూ విశాలమైన స్థలం ఉండేది. అక్కడ సుందర స్మశాన వాటిక నిర్మించడం తో ఇరుకుగా మారింది.దీంతో ఆక్రమణలో ఉన్న భూమి ని గుర్తించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు అక్కడ మేరక పనులు చేపట్టారు. ఆలయం దాదాపు 26 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. సుబ్రహ్మణ్యం స్వామి వారి సష్టి సందర్భంగా పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆదేశించారు. ఈ మేరకు పనులను సర్పంచ్ బురిగా ఆశీర్వాదం పరిశీలించారు.

ఏడిద సంగమేశ్వర స్వామి వారి దేవస్థానం పనులను సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి శ్రీహరిబాబు, దేవస్థానం చైర్మన్ రామిశెట్టి శ్రీనివాసరావు వైసీపీ పార్టీ అధ్యక్షులు పలివెల సుధాకర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శోభారాణి లు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆశీర్వాదం మాట్లాడుతూ ఆక్రమణ సర్వే చేపట్టి ఆలయం స్థలం స్వాధీనం చేసుకోవడం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వల్లే సాధ్యం అయిందని పేర్కొన్నారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పన కు కృషి చేస్తామని ఏడిద వైసీపీ అధ్యక్షులు పలివేల సుధాకర్ చెప్పారు.



# వేణు మాధవ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభం

## చలిని సైతం లెక్కచేయకుండా నగర సంకీర్తన

## అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**శంఖవరం డిసెంబర్ 17 ప్రభటవార్త**



పవిత్ర ధనుర్మాసం పురస్కరించుకొని నగర సంకీర్తన మహోత్సవం ఆదివారం ఘనంగా ప్రారంభం అయినది .మండలంలోని కత్తిపూడి గ్రామంలో సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గల వేణుమాధవ్ స్వామి ఆలయం లో దనుర్మాసాన్ని పురస్కరించుకుని .ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు ఆధ్వర్యంలో ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నగరసంకీర్తన ప్రారంభించారు.ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నూకరాజు మాట్లాడుతూ నేటి నుండి నెలరోజులలు పాటు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి లో ఉంచి హరేరామ హరేరామ రామరామ హరేహరే. హరేక్రిష్ణ హరేక్రిష్ణ కృష్ణ కృష్ణ హరేహరే అనే నామముతో గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు.సూర్యోదాయానికి ముందుగానే నగరసంకీర్తన ముగించుకోవడం జరుగుతుంది అన్నారు.గత ఎనిమిది సంత్సరాలుగా ఈ మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.చలిని సైతం లెక్కచేయకుండా పిల్లలు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గోనడం ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెరుగుతున్నాయి అనడానికి నగర సంకీర్తనే నిదర్శనం. ఈ కార్యక్రమంలో జీలకర్ర త్రిమూర్తులు,కేళంగి పేర్రాజు, కందా తాతిలు,గాబు శ్రీను,కోలా దుర్గా, గాబు వెంకటరమణ మహిళలు గ్రామస్తులు.కమిటీ సభ్యులు పాలుగున్నారు.



# అమలాపురాన్ని అంతర్జాతీయ స్తాయి లో నిలబెట్టారు ...

## వందనకు మంత్రి అభినందనలు

**అమలాపురం టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త.**

అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీలలో తృతీయ స్థానం పొందిన అమలాపురం పట్టణం మద్దాల వారి పేటకు చెందిన పిల్లి వందనకు అమలాపురం హెల్త్ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతగా నిలుస్తుందని.. వందన మరిన్ని బహుమతులు త్వరలో గెలుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి. జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు. వైసిపి నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు. దంగేటి రుద్ర. నాగరపు వెంకటేశ్వరరావు. కాశి వెంకట్రావు. సుధా గణపతి తదితరులు పాల్గొన్నారు.




# అయోధ్య యజ్ఞ అక్షింతలతో శోభా యాత్ర

## -దేవాలయాలు కేంద్రంగా ఇంటింటికి అక్షింతల పంపిణీకి ఏర్పాట్లు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 17(ప్రభాతవార్త):**


అయోధ్య రామ జన్మ భూమి ట్రస్ట్ నుంచి యజ్ఞం చేసిన అక్షింతలు దేశంలో అన్ని రాష్ట్రాలకు, అన్ని జిల్లాలకు, అన్ని మండలాలకు, అన్ని గ్రామాలకు చేరాయి.వాటిని రాజమండ్రి నగరంలో 200 దేవాలయాల నుంచి, ప్రతి ఇంటికి చేర్చే, పని లో బాగంగా ఆదివారం ఇస్కాన్ పక్కన ఉన్న ఆహ్వానం పంక్షన్ హల్ లో అక్షింతలు, కరపత్రం,చిత్ర మాలిక లను తాళ్ళూరి మఠాధిపతి పివి సత్యనారాయణ, శ్రీ శ్రీ ఆత్మానంద స్వామిజీ, ప్రాంత కార్యదర్శి ఓలేటి సత్యనారాయణలు కార్యకర్తలకు అందజేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా ప్రెసిడెంట్ ఎన్ ఎల్ రామారావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేవాలయాలు కేంద్రంగా ఈ యజ్ఞ అక్షింతలు ఉంటాయని,వాటికి 13 రోజులపాటు ప్రతిరోజు "శ్రీరామ జయ రామ జయ జయ రామ " మంత్ర జపం చేసి, అక్షింతలను చిన్న చిన్న కవర్స్ లో ప్యాక్ చేసి ప్రతి ఇంటికి జనవరి 1 తేది నుండి 5 వ తేదీ లోగా అందరికి చేరుస్తారని స్వామీజీలు సంఘ పెద్దలు హిందూ బంధు మిత్రులకు సూచన చేసారు. ఈ అక్షింతలు తీసుకున్న వారంతా జనవరి 22వ తేదీన అయోధ్య రామాలయంలో ప్రతిష్ఠామహోత్సవం సందర్బంగా ప్రతి ఇంటిలో 5 దీపాలు తక్కవ కాకుండా వెలిగించి ఈ రామకార్యంలో పాల్గొంటారని తెలిపారు. మరో దీపావళి కార్యక్రమంగా ఈ రామకార్యం జయప్రదం చేయాలని సూచించారు. అనంతరం శ్రీరామ మజ్ఞ అక్షింతలతో రాజమండ్రి నగరంలో శోభాయాత్ర దిగ్విజయంగా జరిపించారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పెళ్లి కొడుకాయెనే

**శంకవరం డిసెంబర్ 17 ప్రభాత వార్త**

కత్తిపూడి గ్రామంలో పంతం వారి మెట్ట పై వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం లో షష్టి మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం 9:24 నిమిషాలు కు ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ,త్రినాథ్ శర్మ ఆధ్వర్యంలోఎంపీటీసీ జీలకర్ర విష్ణు,సత్య దంపతుల చేతుల మీదుగా స్వామి అమ్మవార్లను పెండ్లి కుమారుడు కుమార్తె లుగా గావించి పూజలు నిర్వ హించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని పురస్కరించుకుని ముత్తయిదువు లచే పసుపు కొట్టే కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి స్వామివారి ఆలయం వద్ద షష్టి మహోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ,ఉదయం 9.21 నిమిషాలకు స్వామివారి కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణలో భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్ స్వామీ ఆలయ చైర్మన్ కేలంగి నూకరాజు, పోసపాటి శివ చంటిబాబు, ఆలయ కమిటీ సభ్యులుగాబు సూరిబాబు,జీలకర్ర లక్ష్మణారావు,జీలకర్ర త్రిమూర్తులు,కోలా స్వామీ,మల్లి పాము బాబులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు





# బిక్కవోలు సుబ్రహ్మణ్యస్వామి ఆలయ చరిత్ర బిక్కవోలు





**ప్రభాత వార్త డిసెంబర్ 17**

### సుబ్రహ్మణ్య షష్ఠి విశిష్టత

సుబ్రహ్మణ్య షష్ఠి లేదా సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి దీపావళి పండుగ తర్వాత జరిగే ఉత్సవం. దీనినే సుబ్బరాయషష్ఠి అని, స్కందషష్ఠి అని కూడా అంటారు. సుబ్రమణ్యేశ్వరుడు జన్మించిన రోజును ఈ పండుగగా జరుపుకుంటాము. ముఖ్యముగా తమిళనాడు లోను, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాలు, కుమారస్వామివార్ల దేవాలయాలు కల ప్రతి చోటా ఈ రోజు విశేష పూజలు జరుపుతారు. ఆలయ సమీపంలో తిరునాళ్ళు వినోద కార్యక్రమాలు జరుపుతారు.తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు లో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి షష్ఠి మహోత్సవం అతి ఘనంగా భక్తులు ప్రభుత్వం జరిపిస్తారు. రేపు జరుగబోయే షష్ఠి కి అన్నీ ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి పర్యవేక్షణ లో దేవాదాయ శాఖ భక్తుల కు ఏ ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లు చేశారు.బిక్కవోలు సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం సుబ్రహ్మణ్య స్వామికి అంకితం చేయబడింది. కాల సర్ప దోషం మరియు నాగ దోష నివారణ పూజల కోసం భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించేవారు. పూర్వం ఈ ప్రాంతాన్ని బిరుదంకిట్ట పురం అని పిలిచేవారు. పెద్దాపురం కోటను మరియు ఈ ఆలయాన్ని కలిపే ఒక పెద్ద సొరంగం ఉండేది. బ్రిటీషర్లు ఈ భూగర్భ సొరంగాన్ని పెద్ద రంధ్రం అని పిలిచేవారు, ఇది తరువాత ప్రస్తుత బిక్కవోలుగా మారింది.ఈ ఆలయాన్ని తూర్పు చాళుక్యుల రాజు గుణగ విజయాదిత్య %×××% క్రీ.శ. 849-892లో నిర్మించారు. ఆలయ గోడలు మరియు గోపురాలపై ఉన్న గొప్ప శిల్పాలు ద్రావిడ నిర్మాణ శైలిని పోలి ఉంటాయి. ఆలయ సముదాయంలో మరో 3 పుణ్యక్షేత్రాలు ఉన్నాయి, వాటిలో శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం మరియు శ్రీ చంద్రశేఖర ప్రసిద్ధి చెందాయి. ఈ దేవాలయం 1121 సంవత్సరాల నాటిదని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయంలో సుబ్రహ్మణ్య సస్తీ ఉత్సవం వైభవంగా జరుగుతుంది. సుబ్రమణ్య స్వామి గోలింగేశ్వర స్వామి ఆలయ సముదాయంలో ఉంది. సుబ్రమణ్య స్వామి వాహనం, నెమలి కుడివైపు దేవతకి ఎదురుగా నిలుస్తుంది.

### బిక్కవోలు సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో పూజలు.

ప్రతి మంగళవారం అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య సస్తి సందర్భంగా ఐదు రోజుల వార్షిక ఉత్సవాలు జరుపుకుంటారు. ఇక్కడి ఆలయంలో దేవత దక్షిణం వైపు ఉన్నందున ఆ దేవతను పూజించడం వలన కుజ మరియు రాహు దోషాల నుండి వచ్చే దుష్ఫలితాలు తగ్గుతాయి. ఈ ఆలయంలో ఇక్కడ నాగదోష పూజ నిర్వహిస్తారు.




# రెండోరోజూ సాగిన దుర్గాదేవి రధయాత్ర

**రాజవొమ్మంగి, డిసెంబర్ 17, ప్రభాతవార్త.**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలంలో ఆది వారం రెండో రోజు విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి ప్రచార రథయాత్ర మారుమూల గిరిజన 13 గ్రామాల్లో ఘనంగా సాగింది. ప్రతీ గ్రామంలో రధానికి ముందు నీటిని వారదిగా పోసి హరతులు ఇచ్చి ఆహ్వానం పలికారు. అమినాబాద్, అమి నాబాద్ కాలనీ, కొమరాపురం, వాతంగి, ఓగిపాలెం, బట్టావారివీధి, లోదొడ్డి, పూదేడు గ్రామాల్లో రధ యాత్రలో దుర్గా మల్లేశ్వరస్వామి ఇరువురుని దర్శించుకోవడానికి గిరిజ ప్రజానీకం పోటెత్తారు. రథయాత్ర వైదిక కమిటీ అర్చకులు మురళీధర శాస్త్రి పర్యవేక్షణలో గురుభవాని తోట సూరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఆదివారం ఉదయం జడ్డంగిలో జరిగిన కార్యక్రమంలో ఎస్. ఐ టి. రఘునాదరావు, మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ, పలువురు అమ్మవారిని దర్శించుకోగా పండితులు సత్కరించారు. జడ్డంగి లోవిజయదుర్గ భజన మండలి కొప్పిలి లక్ష్మి ఆధ్వరంలో చిన్నారులు అమ్మవారి వేశదారణలో కోలాటంతో రధాయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గురు భవాని తోట సూరిబాబు, కాళ్లకూరి రాంబాబు, వూర వీర్రాజు, ఆలయ వైదిక కమిటీ మురళీధరశాస్త్రి, మార్తి యగ్జ నారాయణ శాస్త్రి, సూరిబాబు శర్మ, రవితేజ, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.








# తొలివన్డేలో చెలరేగిన టీమిండియా

## 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా బోణీ కొట్టింది. అసాధారణ బౌలింగ్‌కు మంచి బ్యాటింగ్ తోడుకావడంతో ఘనవిజయం సాధించింది. ఆదివారం జరిగిన తొలి వన్డేలో సమిష్టిగా రాణించిన భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 116 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ 37 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీస్తే ఆవేశ్‌ఖాన్ 27 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. సఫారీ బానయటర్లలో ఆండిలే పెహ్లుక్వాయో49 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 33, టోనీ డిజోర్జ్ 22 బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో 28 పరుగులుచేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 16.4 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి 200 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది.రుతురాజ్‌గైక్వాడ్ ఐదు పరుగులతో విఫలంఅయినా అరంగేట్రప్లేయర్ సాయి సుదర్శన్ 43 బంతుల్లో 9 ఫోర్లతో 55 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ 45 బంతుల్లో ఆరుఫోర్లు, సిక్స్‌తో 52 పరుగులతో ఇద్దరూ అర్ధసెంచరీలుచేసారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్, ఆండిలో పెహ్లుక్వాయో తలో వికెట్‌తీసారు. ఐదు వికెట్లతో విజయంలో కీలకంగా నిలిచిన అర్షదీప్ సింగ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలోనిలిచింది. ఇరుజట్లమధ్య రెండో వండే మంగళవారం జరుగుతుంది. స్వల్పలక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ఐదు పరుగులతోముల్డర్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్,మ రో ఓపెనర్ సాయిసుదర్శన్‌తోకలిసి అప్రమత్తంగా ఆడాడు. భారత్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 61 పరుగులుచేసింది. ఇదేజోరును కొనసాగించిన ఈ ఇద్దరుజోడీ వేగంగాపరుగులు అందుకుంది. సాయిసుదర్శన్ 41 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేస్తే అయ్యర్ 44 బంతుల్లోఅర్ధసెంచరీచేసాడు. విజయానికి ఆరుపరుగుల దూరంలో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్ క్యాచౌట్ కాగా తిలక్‌వర్మ ఒకే ఒక్క పరుగుచేసి సాయిసుదర్శన్ విజయలాంఛనం పూరినతచేసాడు.



# నిన్న షమీ, నేడు ఇషాన్ టెస్టుసిరీస్‌కు దూరం!

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ప్రారంభానికి ముందు భారత్ మరో కీలక ఆటగాడు దూరం అవుతున్నాడు. ఇషాన్‌కిషన్ కూడా రెండు టెస్టుల సిరీస్‌కు అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో ఆతడికివిశ్రాంతినిచ్చిన మేనేజ్‌మెంట్ తెలుగు కుర్రాడుకెఎస్‌భరత్‌కు ఛాన్స్ ఇచ్చింది. ఇషాన్‌స్థానంలో భరత్‌ను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ముందురోజే షమీ ఫిట్‌నెస్ నిరూపించుకోలేకపోవడంతో టెస్టు సిరీస్‌కు దూరం అయ్యాడు. ఇషాన్‌కిషన్ దూరం కావడానికి కారణాలను బిసిసిఐ వెల్లడించలేదు. వ్యక్తిగత కారణాలవల్ల దూరం అవుతున్నట్లుమాత్రమే వివరణ ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన టీమ్‌నుంచి విడుదలచేయాలని టీమిండియా యువ ఆటగాడు ఇషాన్‌కిషన్ బిసిసిఐకి రిక్వెస్టు పెట్టాడు. వ్యక్తిగత కారణాలతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. దీనితో ఇషాన్‌ను టెస్టు టీమ్‌నుంచి తప్పించింది. ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ఉ ఎంపికచేసాం. భరత్ త్వరలోనే జట్టుతో చేరతాడని బిసిసిఐ ప్రకటన జారీచేసింది. డిసెంబరు 26 నుంచి 30 వరకూ జనవరి మూడునుంచి ఏడో తేదీవరకూ టెస్టుమ్యాచ్‌లుంటాయి. ఇక టెస్టు సిరీస్‌కు రోహిత్‌శర్మ కెప్టెన్సీలో శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎ స్‌భరత్‌లు ఉంటారు.

# పెర్త్ తొలిటెస్టులో కుప్పకూలిన పాకిస్థాన్

## 360 పరుగుల తేడాతో ఆసీస్ విక్టరీ



**పెర్త్:** పాకిస్థాన్‌తోజరిగిన తొలిటెసు ్టలో ఆస్ట్రేలియా 360 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఆధిక్యంతో నిలిచింది. ఆసీస్ గడ్డమీద పాకిస్థాన్‌కు ఇది వరుసగా 15వ టెస్టు ఓటమి కావడం గమనార్హం. పాక్‌చివరిసారిగా 1995లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టులో ఆసీస్‌ను ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 487 పరుగులకు ఆలౌట్ అయింది. కెరీర్‌లో చివరి టెస్టు సిరీస్ ఆడుతున్న డేవిడ్ వార్నర్ 164 పరుగులు భారీ శతకంచేయగా మిచెల్‌మార్ష్ 107 బంతుల్లో 90 పరుగులు, ఖవాజా 41, హెడ్ 40 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. టాప్ బానయటర్లు షఫీక్ 42, ఇమామ్ ఉల్ హక్ 62, మసూద్ 30 పరుగులతోరాణించారు. ఒకదశలో 133/3తో పర్వాలేదనిపించేలా కనిపించిన పాకిస్థాన్‌జట్టు తర్వాత వరుసగా వికెట్లు నష్టపోయింది. మాజీ కెప్టెన్ బాబర్ 54 బంతుల్లో 21 పరుగులుమాత్రమే చేసాడు. ఆఘా సల్మాన్ 76 బంతుల్లో 28 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 216 పరుగులు ఆధిక్యం సంపాదించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 233/5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఖవాజా 90 పరుగులుచేయగా వార్నర్ డకౌట్ అయ్యాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కొద్దిలో సెంచరీ మిస్‌చేసిన మిచెల్‌మార్ష్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 68 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

450 పరుగులలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి వచ్చిన పాక్ 89 పరుగులకే కుప్పకూలింది. సౌద్‌షకీల్ చేసిన 24 పరుగులే ఆజట్టుకు అత్యధిక స్కోరు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లు తలో మూడు వికెట్లు తీస్తే స్పిన్నర్ నాథన్‌లియాన్ రెండు వికెట్లు తీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు. మిచెల్‌మార్ష్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసారు. దీనితో నాలుగోరోజే మ్యాచ్‌ముగిసింది. ఈ టెస్టులో ఐదు వికెట్లు తీసిన నాథన్ లియాన్ టెస్టుల్లో 500 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన రెండో ఆఫ్‌స్పిననన్, ఓవరాల్‌గా ఎనిమిదవ బౌలర్ లియాన్‌కావడం విశేషం. మెల్‌బోర్న్ వేదికగా ఈనెల 26న పాక్ ఆసీస్ మధ్య బాక్సింగ్‌డే టెస్టు ప్రారంభం అవుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.